ANDHRA BHOOMI
SECUNDERABAD
Phone No. 74003

ఉదయం ★ ★

Regd. A-394

ఆంధ్రభూమి

ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు

110091

సంపుటి: 1 సంచిక: 207 :: సికిందరాబాద్, 29-4-1961 శనివారం :: 6 పేజీలు: 7 నయాపైసలు

ఆంధ్రభూమి చందా రేట్లు

	పోస్టుద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు. 28-00	రు. 23-00
అర్ధ సంవత్సరానికి	రు. 15-00	రు. 12-00
మూడు నెలలకు	రు. 8-00	రు. 6-25
నెలకు	రు 2-85	రు 2-25

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

క్లాజుయల్ 99 అం॥ వరకు		
కంట్రాక్టు	కాలం అం, 15	4-00
(100 అం, 12 నెలలు	..	3-00
కంపెనీలు, టెండర్లు, కోర్టు నోటీసులు	..	6-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు	..	4-00

ఉపనాయకుని ఎన్నిక విషయంలో ప్రధానికి పూర్తి అధికారం

సముచితమైన చర్య తీసుకోవాలని కోరుతూ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ తీర్మానం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28

కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ ఉపనాయకుని ఎన్నికవిషయంలో తమకు సముచితమని తోచిన చర్య తైకొనటానికి ప్రధాని నెహ్రూ పార్టీ నేడు సంపూర్ణాధికారాన్నిచ్చినది.

ఇందుకు సంబంధించి ఆమోదించిన తీర్మానంతో పార్టీ ఈ పదవి మున్ముందు నాయకుడుగా ఎన్నిక కావటానికి తొలిమెట్టుఅని కాని, కేవలం సీనియారిటినిబట్టి భర్తీ చేయవలసిన పదవి అనికాని అనుకోవటం లేదని ప్రకటించినది.

పార్టీ ఉపనాయకుడు నాయకత్వానికి వారసుడన్న భావం పూర్తిగా తప్పని ప్రధాని నెహ్రూ అన్నట్లు, ఈ అభిప్రాయాన్ని తొలగించటానికి పార్టీ నియమావళిని సవరించాలని సూచించినట్లు తెలుస్తున్నది

మంత్రివర్గంలోని ఇద్దరు సభ్యులు ఉపనాయకత్వానికి పోటీకి దిగటం కాని, ప్రచారం చేసుకోటం కాని వాంఛనీయం కాదని కూడా ప్రధాని స్పష్టీకరించారట.

ఉపనాయకుని మంత్రివర్గ సభ్యులలో నుంచే ఎన్నుకోవలసిన అవసరం కూడా లేదని తీర్మానం [illegible] లేదా శాసనాలని మంత్రిని ఉపనాయకునిగా ఎన్నుకోవాలనిప్రధానిసూచించినట్లు తెలుస్తున్నది. లేదా లోక్‌సభ రాజ్యసభ నాయకులను ఉపనాయకులుగా ఎన్నుకోవచ్చునని ఆయన సూచించారట.

నేడో రేపో ప్రధాని నిర్ణయం

సమావేశానంతరం విలేకరులు ప్రధానివద్దకు వెళ్ళి ఆయన నిర్ణయం ఎప్పుడు హైకాంటాలో తెలుకో గోరగా ఒకటి రెండు రోజులలో అనిఅన్నారు ప్రధాని నెహ్రూ అవసరమని భావించిన పక్షంలో ఈ వ్యవహారంపై సమగ్ర వివరాలన జరపటానికి వీలుగా ఎన్నికను పార్లమెంటు వచ్చే సమావేశం నాటికి వాయిదా వెయవచ్చునని కూడా తీర్మానం సూచించింది.

ఉదయం పార్టీ కార్యవర్గ సమావేశంలో ఉపనాయకుని ఎన్నిక సంబంధంలో జరుగుతున్న "వేడి ప్రచారాన్ని" శ్రీ నెహ్రూ తీవ్రంగా నిరసించారు ఈ పోట్లు పెట్టే ప్రచారంలో తన పేరును తగిలించుకుని శ్రీ నెహ్రూ చాలాబాధ పడ్డారు పార్టీ నాయకుడుగాతన అభిమతాన్ని వెల్లడించడానికి అవకాశం వున్నప్పటికీ తను అలాంటివారిని సూచించలేదన్నారు.

ప్రస్తుత వాతావరణంలో ఈ [illegible] ఎన్నికలు జరుగుట వల్ల శ్రేయస్సుకు మంచిదికాదని, పార్టీ సభ్యులు 80 మందికి పైగా పార్టీ

(మిగతా 6వ పేజీలో)

ఓట్లకోసం సభ్యులు ప్రచారానికిదిగటం శోచనీయమని శ్రీ నెహ్రూ ప్రకటన

తెనాలిలో బాణాసంచా కొట్టులో పేలుడు

ఒకనిమృతి 5 గురికి గాయాలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 28

తెనాలిలో గత బుధవారంనాడు బాణాసంచా కొట్టులో సంభవించిన పేలుడు సంబంధంగా ఒక వ్యక్తి మరణించినటూ, అయిదు గురికి తీవ్రంగా గాయాలు తగిలినటూ తెలుస్తున్నది.

బాణాసంచా తయారుకు మందులు కలుపుతూండగా పేలుడు సంభవించిందట. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

11 మంది సైనికులకు అశోకచక్రాలు

రాష్ట్రపతిచే ప్రదానం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28

[illegible] తగిన శౌర్యానికి గాను రాష్ట్రపతి శ్రీ రాజేంద్రప్రసాద్ ఆమోదించారు.

నాగా విద్రోహులపేటలో ధైర్యసాహసాలను ప్రదర్శించిన 9 మంది సైనికులకూ, ప్రాణం ఒడ్డి కాన్పూర్ వద్ద ఒక విమానం ప్రమాదాన్ని నివారించిన స్క్వాడ్రన్ లీడర్‌కూ, మండుతున్న విమానంనుంచి ఇద్దరు [illegible]ను రక్షించిన లాన్స్‌నాయక్‌కూ అశోకచక్రాలు లభించాయి.

అంగోలాలో 70 మంది అఫ్రికన్లు హతం

లిస్బన్, ఏప్రిల్ 28

అంగోలా రాజధాని లువాండాకు ఉత్తరాన 15 మైళ్ళ దూరంలోఉన్న యుకువా గ్రామంపై జరిపినదాడిలో నిన్న 70మంది ఆఫ్రికన్లు ప్రాణాలు కోల్పోయినట్టు లూసిటానియా వార్తా సంస్థ నేడు వ్యక్తపరచినది.

నీటి సరఫరా ఏర్పాట్ల పునర్వ్యవస్థీకరణ

త్వరితగతిని కానివ్వమని రాష్ట్ర ప్రభుత్వానికి అభ్యర్థన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 29

సికింద్రాబాద్, చిలకలగూడ, బేగంపేట ప్రాంతాలలోని నీటి సరఫరా ఏర్పాట్లను పునర్వ్యవస్థీకరించే పనిని త్వరితగతిని చేయమని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ, హైదరాబాదు నగర పాలక సంఘం ఒక తీర్మానాన్ని ఆమోదించింది. పై ప్రాంతాలలో నీటి కొరత విస్తారంగా వుంటుంది. అక్కడి ప్రజలు పెద్ద ఇక్కట్లకు గురి అవుతున్నారు.

పూర్వపు తీర్మానానికి ఒక సవరణ రూపంలో వున్న ఈ కొత్త తీర్మానాన్ని శ్రీ కె. ఆర్. అబ్బయ్య ప్రతిపాదించారు.

ఒకటి రెండు రోజులలో అనిఅన్నారు ప్రధాని నెహ్రూ అవసరమని భావించిన పక్షంలో ఈ వ్యవహారంపై సమగ్ర వివరాలన జరపటానికి వీలుగా ఎన్నికను పార్లమెంటు వచ్చే సమావేశం నాటికి వాయిదా వెయవచ్చునని కూడా తీర్మానం సూచించింది.

ఉదయం పార్టీ కార్యవర్గ సమావేశంలో ఉపనాయకుని ఎన్నిక సంబంధంలో జరుగుతున్న "వేడి ప్రచారాన్ని" శ్రీ నెహ్రూ తీవ్రంగా నిరసించారు ఈ పోట్లు పెట్టే ప్రచారంలో తన పేరును తగిలించుకుని శ్రీ నెహ్రూ చాలాబాధ పడ్డారు పార్టీ నాయకుడుగాతన అభిమతాన్ని వెల్లడించడానికి అవకాశం వున్నప్పటికీ తను అలాంటివారిని సూచించలేదన్నారు.

ప్రస్తుత వాతావరణంలో ఈ [illegible] ఎన్నికలు జరుగుట వల్ల శ్రేయస్సుకు మంచిదికాదని, పార్టీ సభ్యులు 80 మందికి పైగా పార్టీ

(మిగతా 6వ పేజీలో)

సాంఘిక సేవా కార్యకర్తల సమావేశంలో శ్రీమతి ఇందిరాగాంధి ప్రసంగిస్తున్న దృశ్యం. అరోగ్య మంత్రి శ్రీ బి. వి. జి. రాజును కూడా యీ చిత్రంలో చూడవచ్చు.

ఢిల్లీలో లావోస్ పర్యవేక్షకసంఘ సమావేశం ప్రారంభం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28

లావోస్ పర్యవేక్షక సంఘ సమావేశం నేడిక్కడ సమావేశమై నప్పుడు లావోస్‌లో ఈ సంఘం నిర్వహించవలసిన విధుల గురించి జెనీవా సమావేశం సహ అధ్యక్షులకు సమర్పించవలసిన నివేదికపై సంయుక్త ఏకాభిప్రాయం కుదిరినది.

గంటసేపు జరిగిన సమావేశం అనంతరం జారీచేస్తున్న అధికార [illegible] సంఘం తేది పరిశీలన చేయగలదని తెలిపారు.

పర్యవేక్షక సంఘసమావేశాలకు విజ్ఞాన భవనంలో ప్రధానినెహ్రూ ప్రారంభోత్సవం జరిపారు.

ప్రధాని ప్రసంగం అనంతరం కరడా, పోలిష్ ప్రతినిధులు స్పష్టంగా వ్యవహరిస్తూ సంఘంచేయవలసిన పనిని వివరించి, చాలా క్లిష్టమైన తమ బాధ్యతలను నిర్వహించటంలో సహకారభావంతో పనిచేయగలమని హామీఇచ్చారు.

ప్రారంభ సమావేశానికి రక్షణ మంత్రి శ్రీ వి. కే. కృష్ణమేనన్, విదేశాంగశాఖ అధికారులు, పోలిష్ రాయబారి, బ్రిటిష్, కెనడియన్ హైకమిషనర్‌లు హాజరైనారు. కొద్దిసేపు వాయిదా పడ్డ తరువాత సంఘం రహస్య సమావేశాన్ని ప్రారంభించినది.

తమ ప్రసంగంలో ప్రధాని పర్యవేక్షకసంఘం అధ్యక్ష హోదాలో భారతదేశం చేసిన కృషిని పేర్కొని రెండెళ్ళక్రితం సంఘం నిరర్థకంగా వాయిదాపడటం దురదృష్ట కరమైన విషయమని అన్నారు. సంఘం పని చేస్తూఉన్నటయితే నేటి ఈ ఇబ్బందులు ఏర్పడేవే కాదన్నారు.

లావోస్‌లో తిరిగి ప్రశాంత వాతావరణం నెలకొల్పటంలో రైకానదగు చర్యలలో మొదటది యుద్ధవిరమణ, నిర్దేశించదగ్గ చర్యలు ఎంతవరకు విరమించబడ్డారో తమకు తెలియదని ప్రధాని అన్నారు. యుద్ధవిరమణకు సాగుతూనేఉంది. పరిస్థితి క్షణక్షణానికి మారుతుంటే పర్యవేక్షకసంఘం పనిచేయటం కష్టం.

[illegible] యుద్ధవిరమణకు పూర్తిగా గౌరవిస్తామని ప్రధాని అన్నారు

పర్యవేక్షకసంఘం ఎలా పనిచేయాలి, ఎంతకాలం పనిచేయాలి అనే విషయాలన్నీ అవసరమైతే సహాధ్యక్షులతో సంప్రదిస్తూ మీరు పరిశీలించాలని ఆయన అన్నారు.

నిజమైనదని లావోస్‌లోని పోయవలసి ఉన్నదని, ఇక్కడ కాదని ప్రధాని అన్నారు. అంటే ఢిల్లీనుంచి వెంటనే వెళ్ళటం తమ ఉద్దేశ్యంకాదని ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా లావోస్ వెళ్ళటం మంచిదనే తమ అభిప్రాయమని అన్నారు.

వియంటైనపద్ద పోరాటం ఉధృతం

యుద్ధ విరమణ జరిగే సూచనలు మృగ్యం

వియంటైన్, ఏప్రిల్ 28

లావోస్ రాజధాని వియంటైన్ చుట్టుపక్కల పాథెట్ లావోస్ గెరిలా చర్యలు నేడుఇంకా పెరిగినవి వెంటనే పోరాట విరమణ జరిగే సూచనలేవి బాయా మాత్రంగ సైనికులనిపించకుండానే మరో రోజుగడిచి పోయినది.

రాజధానికి కొద్దిమైళ్ళ దూరంలోకి ఉన్న గ్రామాలలో ప్రజలను పాథెట్ లావో గెరిలాలు భయపెడుతున్నారని పశ్చిమదేశాల సైనిక వర్గాలవారు అన్నారు.

గెరిలా దాడులలో గత వారం రోజులలో అనేకమంది గ్రామస్థులు ప్రాణాలు కోల్పోయినట్టు వార్తలు వెలువడుతున్నవి.

రాయల్ సైనిక దళాలను తీసుకుని ఒక అమెరికన్ విమానం నేడు దక్షిణ లావోస్‌లో పెలో అడవిలో ఉన్న పెంచి విమాన సాధనానికి వెళ్ళినది. వివరాలు తెలియటంలేదు.

(6 వ పేజీలో చూడండి)

ఎన్నికల సంఘంలో ఖాళీ

పూర్తి చేయడానికి ప్రదేశ్ కాంగ్రెస్ సమావేశం జరగదు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 28

ఆంధ్ర ప్రదేశ్ ఎన్నికల సంఘంలో ఏర్పడిన ఖాళీని పూర్తి చేయటానికి ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు తీర్మానం. పట్టం రాజు ప్రదేశ్ కాంగ్రెస్ సంఘ సమావేశాన్ని ఏర్పాటు చేయనిది యాదిగా తలుస్తున్నది.

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవ రెడ్డి యీఖాళీని వెంటనే పూర్తి చేయమని సలహా ఇచ్చిన, ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం యీ ఎన్నికను వాయిదా వేయడానికి నిశ్చయించింది.

ఇప్పుడు యీ సమావేశం జరిగితే ప్రదేశ్ కాంగ్రెస్‌లోని వివాదాలు మరింత రచ్చకెక్కుతాయన్న ఆతంకంతో ప్రధాని ఉపసంఘానికి శ్రీ పట్టం రాజు అభిప్రాయం పంపుతున్నారు.

కాంగో అగ్రనాయకుల గృహనిర్బంధం

రాజీ సాధించటానికి సైనిక అధికారులచర్యలు

ఎలిజబెత్‌విల్లి, ఏప్రిల్ 28

కాంగోనాయకుల సమావేశం జరుగుతున్న కాక్విల్ బాట్రిల్లిని కాంగోలీ సైనికులు స్వాధీనపరచుకొని, ఆ పట్టణంలో సంప్రతింపులు సాగిస్తున్న కాంగో నాయకులందరిని నిర్బంధించినట్లు నేడిక్కడ విశ్వసనీయవర్గాలద్వారా తెలిసింది.

కాంగో అధ్యక్షుడు కసవుబు, లియోపోల్డు విల్లేలోని కేంద్ర ప్రభుత్వ మంత్రులు, కటాంగా అధ్యక్షుడు మోంబేను సైనికులు గృహ నిర్బంధంలో వుంచారు.

కాంగో నాయకుల సంభాషణలు జరుగుతున్న యీ పట్టణాన్ని బాహ్య ప్రపంచంతో సంబంధం లేకుండా, తంతి, టెలిఫోన్ తీగెలు, రోడ్డురవాణా సంబంధాలు లేకుండా చేసేశారు.

నాయకులందరిని నిర్బంధించిన యీ సైనికులు, "నాయకుల సమావేశం సఫలం కావాలని, సఫల మయ్యేవరా సమావేశంలోనుండి ఎన్నడూ లేకరావని కాంక్షిస్తున్నారు. రాజీ కుదుర్చుకోనే దాకా యీ రాజకీయ నాయకులను నిర్బంధంలో దించటానికి యీ సైనిక నాయకులు నిర్ణయించుకున్నారు.

కటాంగా అధ్యక్షుడు మోంబే పై సైనికులు చెయ్యిజేసుకొని, హింసించినమాట నిజమేనా అని అడుగగా అయిపుండ వచ్చునని, మోంబేపట్ట మొరటుగా వ్యవహరించి నట్లు అవరాల ద్వారానే తెలిసింది.

విదేశీ సలహాదారుల తొలగింపు

సమితి సహాయంకోసం కేంద్ర కాంగో ప్రభుత్వ విజ్ఞప్తి

లియోపోల్డ్‌విల్లి, ఏప్రిల్ 28

కోల్‌వాల్‌విల్లిలోని కటాంగా ప్రతినిధివర్గం వెంట ఉన్న విదేశ సలహాదారులను తొలగించటంలో సహాయపడాలని ఐక్యరాజ్యసమితిని కాంగో కేంద్రప్రభుత్వం కోరినట్లు ఇక్కడి సమితి కేంద్రకార్యాలయం ధృవపరచినది.

కటాంగాలో బెల్జియన్ మోంబేపక్షం ద్వారానికి సలహాదారులుగా ఉన్న విదేశీయులు లంచాలకు లోనుకాని దేశంలోనుంచి బహిష్కరిస్తూ తమ పదవులకు ఉత్తమ్యదేనినట్లు కాంగో కేంద్ర ప్రభుత్వ విదేశాంగమంత్రి జోసెఫ్ బోంబాకో ప్రకటించారు.

నేడు ఉదయం వాల్టర్‌విల్లిలో అరెస్టయిన కాంగో విదేశీ సలహాదారులను విమానాలలో లియోపోల్డ్‌విల్లికి పంపివేస్తుంది. కాంగోనుండి వెళ్ళేందుకు వారు అక్కడనిర్బంధంలోకి వుంచారని సమితి ప్రతినిధి వెలడించారు.

కటాంగా సాయుధ దళాలకుచెందిన ముగ్గురు బెల్జియన్‌లను ఉత్తర కటాంగాలోని కామినాస్థావరంనుంచి బాజాపిల్లికి చేరవేశారని అయిన తెలియజేశారు.

కటాంగా ప్రభుత్వంక్రింద పని చేస్తున్న అందరు విదేశీ సలహాదారులను బహిష్కరిస్తూ ఉత్తర్వులు జారీ చేశామని కాంగో కేంద్రప్రభుత్వంలో విదేశాంగమంత్రి శ్రీ బోంబాకో ప్రకటించారు.

బోంబే మొండి వైఖరి

శ్రీ బోంబే విమానాశ్రయంలో పెక్కు ఇబ్బందులకు గురైన ఎలిజబెత్ విల్లికి తిరిగి వెళ్ళడానికి ప్రయత్నించిన కాంగో రాజకీయ నాయకుల సమావేశంలో పాల్గొనరాదన్న తన నిర్ణయాన్ని మార్చుకోనలేదట.

తిరుగుబాటు చేసిన గుమ్మటం దళం రద్దు

సైనికాధికారులపై డిగాల్ క్రమశిక్షణాచర్యలు

అల్జీర్స్, ఏప్రిల్ 28

అల్జీరియాలో తిరుగుబాటు లేవదీసిన వారిపై ప్రభుత్వ కారణంగా గాలిగుమ్మటాల సైనిక దళాన్ని రద్దుచేస్తూ ఫ్రాన్సు అధ్యక్షుడు డిగాల్ ఉత్తర్వులను జారీ చేశారు. భారీ ఎత్తున సైనికాధికారులపై క్రమశిక్షణ చర్యలను తీసుకొంటున్నారు.

5 గురు జనరల్స్‌నూ, నలుగురు కలూనల్స్‌నూ, ఒక నావికాదళ లెఫ్టినెంట్‌నూ అరెస్టు చేసి ప్యారిస్‌కు పంపివేశారు. 200 మంది అధికారులపై క్రమశిక్షణ చర్యలను తీసుకొంటున్నారు.

అల్జీర్స్‌లోని మూడు పదవతరగతుల పునర్వ్యవస్థీకరణను నిషేధించారు. అల్జీర్స్ ప్రాంతంలో 401 మందిని అరెస్టు చేశారు. 8 250ఆయుధాలను ప్రజలు పోలీసులకు అప్పగించారు.

రెడ్డి యీఖాళీని వెంటనే పూర్తి చేయమని సలహా ఇచ్చిన, ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం యీ ఎన్నికను వాయిదా వేయడానికి నిశ్చయించింది.

ఇప్పుడు యీ సమావేశం జరిగితే ప్రదేశ్ కాంగ్రెస్‌లోని వివాదాలు మరింత రచ్చకెక్కుతాయన్న ఆతంకతతో ప్రధాని ఉపసంఘానికి శ్రీ పట్టం రాజు అభిప్రాయం పంపుతున్నారు.

లంకలో గస్తీ సైనికులపై కాల్పులు

మేడేన సమావేశాలు ప్రదర్శనకు నిషేధం

కొలంబో, ఏప్రిల్ 28

శ్రీలంకలో ఉత్తర ప్రాంతంలో వున్న జాఫ్నావద్ద గస్తీ సైనికుల వాహనంపై నేడు రాత్రి కాల్పులు జరిపారని ప్రభుత్వం ప్రకటించింది. ఒక డ్రైవర్‌కు ఒక సైనికునికి గాయాలు తగిలాయి.

బట్టికోలాలో కూడా ఒక గస్తీ సైనిక వాహనంపై కాల్పులు జరిపారు. ఈ రెండు దుర్ఘటనలు మినహాయిస్తే దేశం అంతా ప్రశాంత పరిస్థితి నెలకొంది. కొన్ని చోట్ల సమ్మెలు జేశారు.

మేడేన ఊరేగింపులు, ప్రదర్శనలు జరుపరాదని ప్రభుత్వం ఆజ్ఞా పించింది. ముందు అనుమతితో బహిరంగ సభలు జరుపవచ్చునట.

అమెరికాచే అంతర్రిక్షనౌక ప్రయోగం

తిరిగిస్వాధీనం చేసుకున్నపైనం

వాలాప్స్‌ద్వీపం, ఏప్రిల్ 28

ఇటు నేలపై మానవులను ఒక "మెర్క్యురీ" అంతరిక్ష నౌకను అమెరికా విజయవంతంగా ప్రయోగించి తిరిగి స్వాధీనం చేసుకొంది. అంతరిక్షనౌక బరువు 1 1/2 టిన్నులు

ఈ అంతరిక్షనౌకను అమర్చిన రాకెట్ 155 మీల్సుల ఎత్తులో పేలి భస్మమైన ఆకాశంలో దూసుకు పోయింది.

నగరపాలక సంఘం సంచిప్రతిపక్షసభ్యుల నిష్క్రమణ

మేయర్ చర్యపట్ల నిరసన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 28

ఒక సభ్యుని సంతకం నిజమైనదో కాదో చూడవలసి నదిగా మరో సభ్యుని ఆదేశించి మేయర్ శ్రీ వేద [illegible] విధంగాను "అసభ్యంగా" మాట్లాడుతున్నారని నిరసిస్తూ నగరపాలక సంఘ సమావేశంనుంచి నేడు 29 మంది ప్రతిపక్ష సభ్యులు నిష్క్రమించారు.

జబ్బార్ వరదబాధితులకు మేయర్ నిధినుంచి 10 వేల రూపాయల సహాయం అందజేయాలని కోరుతున్న తన తీర్మానాన్ని ప్రతిపాదించటానికి నిరాకరిస్తూ తనకు అధికారాన్ని ఇచ్చినట్లు ఇత్తిహాద్ పక్ష కార్యదర్శి సయ్యద్ అహమద్ ఒక లేఖ తెచ్చారు.

ఆ లేఖను తీసుకొని మేయర్ దానిపైఉన్న సంతకం జిరాజుద్దీన్ దేనా కాదా చూడవలసినదిగా నగరపాలక సంఘ కార్యదర్శిని కోరారు.

ఈ చర్యపట్ల ప్రతిపక్ష సభ్యులు తీవ్రనిరసన ప్రకటించి, మొత్తం 29 మంది సభ నుంచి నిష్క్రమించారు.

వియత్నాం వేలాలో ఆర్టిలరీ కాల్పులు

ఆర్టిలరీ సైనికుల తిరుగుబాటు

సైగాన్, ఏప్రిల్ 28

వియత్నాం రాజధాని సైగాన్ నుండి 40 మైళ్ళ దూరంలోఉన్న వేలా పట్టణంలో ఆర్టిలరీ సైనికులు తిరుగుబాటు చేసినట్లు తెలుస్తున్నది.

ఆర్టిలరీ సైనికులు తిరుగుబాటు చేసి, ఆ పట్టణంలోని ఆర్టిలరీ కాల్పులు జరిపారని ఆ ప్రాంతంలో పనిచేస్తున్న ఒక విదేశీయుడు తెలిపాడు.

నగరపాలక సంఘంలో కాంగ్రెస్ తొలిపరాజయం

సభ్యుల అలక్ష్య వైఖరి కారణంగా అధికార తీర్మానం ఓటమి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 28

హైదరాబాద్ నగరపాలక సంఘంలో అధిక సంఖ్యాక బలం ఉండికూడా కాంగ్రెస్ నేడు పరాజయమూడవలసి వచ్చినది. నగరపాలక సంఘం [illegible] ఇది తొలి పరాజయం.

[illegible] వైద్య [illegible] సంబంధించిన [illegible] కాంగ్రెస్ [illegible] సభ్యుడు [illegible] ఓడి పోయినది.

నగర పాలకసంఘ కాంగ్రెస్ పక్ష నాయకుడు శ్రీ పి. ఎల్. శ్రీనివాస్ తర్వాత పరిణామాలలో మాట్లాడారు.

(మిగతా 6వ పేజీలో)

ఎన్నికల సంఘంలో ఖాళీ

పూర్తి చేయడానికి ప్రదేశ్ కాంగ్రెస్ సమావేశం జరగదు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 28

ఆంధ్ర ప్రదేశ్ ఎన్నికల సంఘంలో ఏర్పడిన ఖాళీని పూర్తి చేయటానికి ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు తీర్మానం. పట్టం రాజు ప్రదేశ్ కాంగ్రెస్ సంఘ సమావేశాన్ని ఏర్పాటు చేయనిది యాదిగా తలుస్తున్నది.

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవ [illegible]

కాల్పులలో గాయపడిన ఇద్దరి మృతి

బ్రిగారిజిల్లా దుర్ఘటన

బెంగుళూరు, ఏప్రిల్ 28

బళ్ళారి జిలాలోని హులిసిహాడి గల్లిలో ఏప్రిల్ 26 న పోలీసులు జరిపిన కాల్పులలో గాయపడిన 8 మందిలోను నేడు ఇద్దరు మరణించారు.

5 సంవత్సరముల కాకపారి జరిగే "మరియమ్మన్ ఉత్సవం" సందర్భంగా ఈ దుర్ఘటనలు జరిగింది.

దేవాలయంవద్ద బలి ఇస్తున్న ఎనుము కళేబరాన్ని పోలీసులు తొలగిస్తుండగా అక్కడ గుమిగూడిన వ్యక్తులు దొర్లడానికి దిగగా పోలీసులు కాల్పులు జరిపారు. పైనూ కాష్ఠంలో జంతుబలి నిషిద్ధం.

పాలడుగులో నూతన వైద్యశాల

ఆర్థిక మంత్రిచే ప్రారంభోత్సవం

నత్తెనపల్లి, ఏప్రిల్ 28

ఇక్కడికి 38 మైళ్ళ దూరంలో ఉన్న పాలడుగుగ్రామంలో ఇటీవల ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి నూతన వైద్యశాలకు ప్రారంభోత్సవం చేశారు. 30 జతల ఎడ్లు గట్టిన రథముపై శ్రీ బ్రహ్మానంద రెడ్డిని గ్రామవీధుల గుండా ఊరేగింపుతో తీసుకొని వెళ్లారు (ఈవార్త సంగ్రహంగా ఇదివరకే ప్రకటింపబడింది)

(ఈ వార్త సంగ్రహంగా ఇదివరకే ప్రకటింపబడింది

వైద్యశాల భవనదాత శ్రీనివాసుల కృష్ణమాచారి మంత్రికి నూతన వస్త్రములు చందనతాంబూలాలు ఇచ్చి సత్కరించారు.

తరువాత జరిగిన బహిరంగ సభకు మేడికొండూరు పంచాయితీ సమితి అధ్యక్షుడు శ్రీ కోటిరెడ్డి అధ్యక్షత వహించారు.

పంచాయితీ తరఫున శ్రీ తూమాటి సత్యనారాయణ, కాంగ్రెస్ సంఘం తరఫున శ్రీ పురాణం సుబ్బారావు స్వాగత వక్తలు సమర్పించారు

శ్రీ శాఖమూరి రామారావు వందన సమర్పణ చేశారు.

పొట్టిపాడు కోగ్రపాడు గ్రామములలో కూడా శ్రీ బ్రహ్మానంద రెడ్డి బహిరంగ సభలలో ప్రసంగించారు.

శాసనసభ్యుడు శ్రీ జి రామస్వామి రెడ్డి శాసన సమితి సభ్యుడు షేక్ గాలీబ్ సాహెబ్, తాలూకా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ రామరెడ్డి, కార్యదర్శి డాక్టర్ తురగా సుబ్బారావు కూడా యీ పర్యటనలో పాల్గొన్నారు.

జిల్లా పరిషత్తు మాధ్యమిక పాఠశాల

నూతన భవన ప్రారంభోత్సవము

తక్కుగూడ, ఏప్రిల్ 28

తుక్కుగూడ మాధ్యమిక పాఠశాల నూతన భవన ప్రారంభోత్సవము మే నెల 21-వ జరిగింది. శ్రీ చింతల ప్రతాపరెడ్డి, వారి తండ్రిగారి జ్ఞాపకార్థముగ పాఠశాలకు దాన మొసగిన భవన ఆవరణలో, ఇబ్రాహీం పట్టణ పంచాయితి సమితి, గ్రామ ప్రజల విరాళములతో నూతనముగా రెండు గదులు నిర్మాణము జరిగింది.

ఉదయము ప్రభాతభేరి జరిగింది మండల కాంగ్రెసు కార్యదర్శి శ్రీ బాలాప్రహాదు జెండా పతాకా విష్కరణ చేశారు.

సాయంకాలము 5 గంటలకు, జిల్లా పరిషత్తు అధ్యక్షులు డాక్టర్ యం. యస్. లక్ష్మీనరసయ్యచే నూతన భవన ప్రవేశము జరుపబడినది శ్రీ యస్. ఎ. శేషాచార్య హైదరాబాద్ జిల్లా విద్యాశాఖాధికారి అధ్యక్షతన సమావేశము జరిగినది పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. బ్రహ్మానందము పాఠశాల వార్షిక నివేదిక చదివారు ఇబ్రాహీం పట్టణ పంచాయితి సమితి ఉపాధ్యక్షులు శ్రీ. యం నారాయణగౌడ్ గ్రామ ప్రజలు పాఠశాల పురోభివృద్ధికై చేసిన కృషిని ప్రశంసించుచు, భవన దానకర్త శ్రీ ప్రతాపరెడ్డి పాఠశాలను ఉన్నత పాఠశాలగా మార్చు పనకు ప్రజలందరు ఇట్లే సహకరించి కృషి సల్పాలన్నారు. ఇబ్రాహీం పట్టణ పంచాయితి సమితి చీఫ్ ఎక్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ కె వి రెడ్డి హరిజన విద్యార్థులకు లభించు సదుపాయాన్ని వివరించి హరిజన విద్యార్థులకు డాక్టరు లక్ష్మీనరసయ్య, ఉపకార వేతనములను, దుస్తులను యిప్పించారు.

శ్రీ సత్యనారాయణరావు సమ్మిపూర్తి ఉత్సవం

మచిలీపట్నం, ఏప్రిల్ 28

బందరులో ప్రముఖ వ్యాపారస్థుడు శ్రీ శింగంశెట్టి వెంకటసత్యనారాయణ రావు నాయుడి పన్నిపూర్తి వుత్సవము మొన్న శనివారంనాడు దేవీపేటలోని వారి "విష్ణువిహార వనము"లో వారి పుత్రులు శ్రీ మధుసూదనరావు, పాండురంగారావుల ఆధ్వర్యాన జరుపబడింది శ్రీ వెంకటేశ్వరస్వామి వారి పూజ జరుపబడిన తరువాత శ్రీ సత్యనారాయణరావు నాయుడుకు, బందరు పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ సన్నాల వేణుగోపాలరావు నాయుడు సన్మానపత్రం సమర్పించారు పట్టణములోని పలు ప్రముఖులు ఈ పుత్సవమునకు హాజరయిన శ్రీ నాయుడుకు తమ అభినందనములర్పించారు. (స్వ వి)

ప్రాథమిక ఆసుపత్రి

పారిపాడు

సికింద్రాబాదు, ఏప్రిల్ 28

ప్రముఖవ్యక్తులు మండలంలోని కాపర్ నల్పట్ త్యాగం అనుమతి బిక్షలతరి శ్రీమతి సరోజినీదేవి వారం క్రింపటి గాంధి ఎస్టేటులోనున్నారు గత బుధవారం నాడు అమె మరణించినట్లు తెలుస్తుంది (స్వవి.)

'పతితుల' ఉత్తరాశ్రమం

వరంగల్లు శాఖ వారికోత్సవం

వరంగల్, ఏప్రిల్ 28

ప్రభుత్వం నడుపుచున్న జైలు నిర్వాసిత శ్రీ శివ సంరక్షణ కేంద్ర వార్షికోత్సవం మొన్న నగర్‌లోని నయీంనగర్‌లో జరిగింది. ఈ సంస్థ ఏర్పాటులో జరిగిన సభకు సాంఘిక సంక్షేమ శాఖా డైరెక్టరు శ్రీ యం బి రాజారావు అధ్యక్షత వహించారు అధ్యక్షోపన్యాసంలో శ్రీ రావు, జైలు విడుదలైన స్త్రీ, శిశుసంరక్షణ కేంద్రాలు ఎలా నిర్వహించటం జరుగుతున్నదో, వాటి కార్యక్రమమేమిటో వివరించారు

వరంగల్ జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ ఇ వెంకటరమణయ్య సభికులకు సాగతమిచ్చారు సాంఘిక రక్షణ కేంద్రం సూపరింటెండెంట్ శ్రీ యం కృష్ణారావు వార్షిక నివేదికను సభ్యులకు వివరించారు శ్రీ కృష్ణారావు వందనసమర్పణతో సభ ముగిసింది. (స్వ. వి)

గాంధీ స్మారక నిధి కార్యక్రమం

కోటిరూపాయలనిధిలో ఇప్పటికి రు. 30 లక్షలు సక్రమ వ్యయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28

గాంధీ స్మారకనిధి వారు గాంధీజీ సిద్ధాంతాలనూ ప్రవచనాలనూ ప్రచారం చేసే నిమిత్తం ఇంకా నాలుగు ప్రదర్శన శాలలను నెలకొల్పాలని నిశ్చయించారు. ప్రతి ప్రదర్శన శాలలోనూ, ఒక గ్రంథాలయం, ఒక పఠనా మందిరం. ఒక ప్రదర్శన శాల, గాంధీజీ జీవితంలోని వివిధ ఘట్టాల చిత్రాలతో నూడిన ఒక గాలరీని ఏర్పాటు చేయాలని నిశ్చయించారు. మహాత్మా గాంధీ జీవితం కార్యక్రమాల వల్ల పవిత్రమైన 80 ఖ్యాతి ప్రదేశాల్లో రాతి స్తంభాలు నెలకొల్పాలనికూడా ఈ స్మారకనిధివారు నిశ్చయించారు. ఈ రాతి స్తంభాల స్వరూపాలను భారతీయ ప్రఖ్యాత చిత్రకారుడు శ్రీ నందలాల్ బోస్ నిర్ణయిస్తారు.

గాంధీ వేదాంతం పై పరిశోధనలు చేసే వారికి ఉపకార వేతనాలు ఇతర సౌకర్యాలూ కల్పింప బడతాయని ఈ నిధివారు తెలియజేస్తున్నారు

కేంద్ర సమాచార, ఆకాశవాణి వ్యవహారాల మంత్రిత్వ శాఖవారి సినిమా విభాగంతో కలసి ఈ నిధి వారు గాంధీజీ జీవితాన్ని 12,000 అడుగుల పొడవుగల వార్తా చిత్ర నిర్మాణాన్ని ప్రస్తుతం సాగిస్తున్నారు

ఈ కార్యక్రమాలకు గాను కేటాయింపబడిన కోటిరూపాయల నిధిలో ఇప్పటికి దాదాపు రు 30 లక్షలు ఖర్చు పెట్టటం జరిగింది.

పురపాలక బాలల ఉద్యానవనము

శ్రీ శివరామప్రసాద్‌చే ప్రారంభోత్సవము

మచిలీపట్నం, ఏప్రిల్ 28

కృష్ణా జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ మంతుగారి బాబయ్యార్జగడ్డ శివరామ ప్రసాద్ బహద్దరు యీ నెల 24 సాయంకాలము కాలేజీ సెంటరులోని కి॥ శే॥ కాకరమూడి సుబ్బారావు నాయుడుపురపాలకబాలల ఉద్యానవనమునకు ప్రారంభోత్సవము చేశారు పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ సన్నాల వేణుగోపాలరావు సభకు అధ్యక్షత వహించారు.

శ్రీ శివరామ ప్రసాద్ ఉద్యానవనమునకు ప్రారంభోత్సవము చేస్తూ "శ్రీ సుబ్బారావు నాయుడు నాకు బాల్య ప్రియమిత్రుడు ఆతడు మామూలు గుమాస్తా గిరి నుండి ఉన్నతపదవుల నందుకొని కృతార్థుడయ్యాడు కార్యదక్షత గల మనుషులు వారి వల్లనే నేను ప్రజా సంస్థలలో కాలుపెట్టి కార్యక్రమములను కొనసాగిస్తున్నాను పార్కులు పట్టణమునకు ఊపిరి తిత్తులలాంటివి ఈ పార్కులో ఆటలు ఆడే పిల్లలు శ్రీ సుబ్బారావు నాయుడి అంత వారు కావాలని నా ఆకాంక్ష" అని అన్నారు

తరువాత శ్రీయుతులు రాళపల్లి అమృత రావుమ్మ (యం యల్ ఎ) చిట్టా బాలకృష్ణ కాప్తి కోళ్ళ పర్తి వెంకటేశ్వరావు ఎడి రంగారావు వి. ధర్మారావు నాయుడు నాగేశ్వర రావు మున్నగు వారు శ్రీ సుబ్బారావు వారిక సంస్థలను ఆంధ్రాబ్యాంకు, ఆంధ్రా ఫ్రంటియిక్ కంపెనీ, హిందూస్థాన్ టెలెయిల్ కంపెనీ తమ కార్యనిర్వహణ పరిధి బాలా అభివృద్ధికి తెచ్చారని కొనియాడుతూ జోహార్లు అర్పించారు

శ్రీ శివరామ ప్రసాద్ బహద్దరుకు శ్రీ గోపాలరావుగారు వినతి పత్రాన్ని సమర్పించారు పురపాలక సంఘాధ్యక్షులు వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

భారత రక్షణ శాఖకు స్వయంచోదిత వేధలు

త్వరలో ఏర్పడనున్న సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28

భారతసైన్యం విమానభ్రమలంమాదనే ఆభారపడక, స్వయం చోదిత వేధులను గూడా సమాయత్తపరచుకుని పటిష్టమైన సైనికవ్యవస్థగా రూపొందనున్నదని అభిజ్ఞవర్గాల ద్వారా తెలుస్తున్నది.

భారత ప్రభుత్వం ఇంకా ఈ స్వయంచోదితవేధులు కొనే విషయంలోగాని, కీలకసామర్థ్యాల్లో వాటిని నిలిపే విషయంలోగాని ఇంకా ఏమీ నిశ్చయించినట్లులేదు.

ప్రస్తుత వాతావరణాన్ని బట్టి ఆకాశంలోకి ఈ అస్త్రాలను విడిచే అవకాశం మచ్చుకుగూడా తళుకుండా పోయింది భారత సైన్యం కొడుతున్న విధంగా యీ అస్త్రాల నాయత్త పరచినప్పటికి భూమి నుండి ఆకాశంలోకి మాత్రమే ఏటి ప్రయోగం సాధ్యమవుతుంది

బ్రిటన్‌లోతయారైన "బ్లడ్‌హౌండు" అనే ఈ తరగతి వేధి జయిపక్షదమైన అభివృద్ధి సాధించింది. ఈ వేధిని బ్రిటిష్ తీర రక్షణకు వినియోగిస్తున్నారు.

ఈ తరగతి స్వయం చోదిత వేధి వేగంగా చొచ్చుకొని వస్తున్న విమానాలను సూటికి 90 పాళ్ళు నాశనం చెయగల సామర్థ్యం కలిగి వుంటని 25000 మైళ్ళ ఎత్తుగల భారత టిబెట్టు సరిహద్దు ప్రాంతాల్లో ఉపయోగించాలంటే సర్వదా కదలుతూవుండే వాహనాలపైన ఈఆయుధాలను వుంచాల్సివుంటుంది

స్వయం చోదిత వేధుల ప్రయోగానికి అవసరమైన ఎలక్ట్రానిక్ పరికరాలను లైసెన్సు పొంది మన దేశంలోనే తయారు చేయవచ్చు. భారతదేశం ఇప్పటికే పలురకాల ఎలక్ట్రానిక్ పరికరాలను తయారు చేస్తున్నది. ఈ వేధలను తయారుచేసే బ్రిటిష్ సంస్థలు కొన్ని భారత ప్రభుత్వంతో సంప్రతింపులు జరిపినవనీ, తత్ఫలితంగా వీటి నిర్మాణ వ్యయం చాలా వరకు తగ్గవచ్చుననిపిస్తుంది ఈ వేధలను ప్రయోగించే విధానాల్లో శిక్షణ నివ్వటానికి తగిన సమాచార సామగ్రి సిద్ధంగా వున్నదని భారత ప్రభుత్వం ప్రకటిస్తున్నది ఈశిక్షణఇంగ్లండులో ఇస్తారు కాని ఈ విషయమై ప్రభుత్వం ఏ విధమైన నిర్ణయం ఏర్పాటను ఇంగ్లండుతో చేసుకోలేదు

శ్రీ వెంకటాద్రి మెమోరియల్ హాకీ

హైదరాబాదు ఏప్రియల్ 28

శ్రీ వెంకటాద్రి మెమోరియల్ హాకీ ఛాంపియన్‌షిప్ పోటీలో నిన్న హిందూస్తాన్ స్పోర్టింగ్ జట్టు, రైల్వే రిక్రియేషన్ క్లబ్ జట్టును 2-0 గోలులతో ఓడించింది.

హిందూస్థాన్ స్పోర్టింగ్ జటువారు క్వార్టర్ ఫైనల్సులో రైల్వే మెకానికల్ డిపార్ మెంటుజట్టుతో మే 1 న పోటీ చేయవలసివుంటుంది.

హిం స్పో. జట్టు సెంటర్ ఫార్వర్డ్ లక్ష్మీనారాయణ మొదటి 15 నిముషాలో మొట్టమొదటి గోల్ సాధించారు రైట్ అవుట్ బందరు విశ్రాంతి తరవాత ఆట ప్రారంభమైన 10 వ నిముషంలో రాజునుండి బంతి అందుకుని రెండవగోలు సాధించారు.

మల్లూరు వద్ద అగ్ని ప్రమాదం

రు. 3,800 విలువగల దేవస్థానం ఆసి దగ్ధం

వరంగల్, ఏప్రిల్ 27

ములుగు తాలూకా మల్లూరు గ్రామం శివారులో వున్న రిజర్వు అడివిలో శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి ఆలయం ఈ నెల రెండవ వారంలో పరశురామ ప్రీతి అయింది శ్రీ సామివారి ఆసి అగ్నికి పూర్తిగా ఆహుతు అయింది సర్పం మొత్తం సుమారు రు 3,800 విలువ వుంటుందని తెలుస్తుంది ఈ సంవత్సరం స్వామివారి "కల్యాణోత్సవం" జరిపేందుకు ప్రభుత్వం ధనసహాయం చేయాలని ఈ గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

(స్వ. వి)

దేశవ్యాప్తంగా 100 అధ్యాయ కేంద్రాలు

స్థాపనకు అఖిలభారత యువజన కాంగ్రెసు నిర్ణయం

లాహోర్‌లో ఉత్తర వియత్నాం సైన్యాలు తమ తీవ్ర సాహసాన్ని ప్రదర్శించి లాహోర్‌కు రానున్న అంతర్జాతీయ పర్యవేక్షక బృందం యీ విషయాన్ని తమకు తాముగానే సంతృప్తి పడిగలరని ఆశాభావాన్ని ఫోమా ప్రకటించారు.

వీడ్కోలు స్వాగతమూ

రాజమండ్రి, ఏప్రిల్ 28

రాజమండ్రి పురపాలక సంఘ అక్కౌంటెంటు శ్రీ ఎ. వి చినస్వామి గూడూరుకు మేనేజరుగా బదిలీ అయిన సందర్భంలో, వారికి వారి నానే వచ్చిన శ్రీ పి సత్యనారాయణకూ, యీ నెల 25 సాయంత్రము ప్రభుత్వ ఎ జి ఓ ల సంఘ శివ సంలో పురపాలక సంఘ ప్రాథమికోపాధ్యాయి సంఘము వారు తనేటి విందు చేశారు. మున్సిపల్ ఇంజనీరు శ్రీ సి. వి.-బి. శర్మ అధ్యక్షత వహించారు. ప్రాథమికోపాధ్యాయ సంఘ కార్యదర్శి శ్రీ కె ఎస్ ప్రకాశరావు వీడ్కోలూ - స్వాగత ప్రసంగం చేశారు అధ్యక్షులు శ్రీ శర్మ, శ్రీ పోతాబత్తుల వెంకట్రావు, శ్రీ ఆచారి గారలు శ్రీ చినస్వామిని ప్రసంసిస్తూ ప్రసంగించారు. శ్రీ చినస్వామి ఉచిత రీతిని ప్రత్యుత్తరమిచ్చారు. (స్వవి.)

రవీంద్ర శత జయంతి

రాజమండ్రి, ఏప్రిల్ 28

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే కవీంద్రుడు రవీంద్రనాథ టాగూరు శత జయంత్యుత్సవాల సందర్భ ప్రత్యేకాధికారిగా, నియమించబడిన శ్రీ ఆదంట జానకిరామ్ 24-25 తేదీలలో, యిక్కడ మకాముచేసి సానిక నిర్వహణ సంఘం వారిని కలుసుకొనిసంప్రదించికొన్నిసూచనలిచ్చుకున్నసాయింత్రం శ్రీ వెల్వావెంకట రాజు అధ్యక్షతను జరిగిన లోటరీ సమావేశంలో టాగూర్ శత జయంతి జయప్రదంగా జరిగించుటలో లోటరీ సభ్యులు ప్రధాన పాత్ర వహించాలని విజ్ఞప్తి చేశారు. రవీంద్రుడు సర్వదా రమ్యతను ఎక్కువ రాధించేవాడో సౌందర్యమును కల్పన చేయుటలో సృష్టించుటలో ఎంతో సక్తి చూపేవాడో శాశ్వతమైన దివ్య సౌందర్యమును ఎటు తపన చేశాడో, తమ ప్రసంగంలో శ్రీ జానకిరాం వివరించారు. శ్రీ అయ్యంకి వెంకటచలపతిరావు ప్రధాన అతిథికి డాక్టర్‌తోటిటి కనకరాజు యితర అతిథులకూ వందన సమర్పణ చేశారు. (స్వవి)

పాకిస్తాన్ నిర్బంధిత పల్లెకారుల విడుదల

కరాచీ, ఏప్రిల్ 28

గతవారంలో, అక్రమంగా తూర్పు పాకిస్తాన్ సరిహద్దు నతిక్రమించారనే ఆరోపణ పై నిర్బంధించిన 800 మంది పల్లె కారులలో అనుగురిని తప్ప మిగితా వారందరినీ విడుదల చేసినట్లు తూర్పుపాకిస్తాన్ ప్రభుత్వం పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి తెలిపినట్లు మార్నింగ్ న్యూస్ పత్రిక పేర్కొన్నది.

ఇటీవల జెస్సూర్ ప్రాంతంలో పశ్చిమ బెంగాల్ అధికారులు నిర్బంధించిన సర్వేయర్ సరిహద్దు నిర్ణయ బృందం అధ్యక్షుడని, పాకిస్తానీ సరిహద్దు నిర్ణయాధికారి వద్దనుంచి ఇండియా ప్రభుత్వ సరిహద్దు నిర్ణయాధికారి వద్దకు అతడు జాబితానుక వెళ్తున్నట్లు గూడా తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వం తెలిపింది.

ఇజ్రాయిల్‌కు టెలిఫోన్ సౌకర్యం

వరంగల్, ఏప్రిల్ 28

ఖమ్మంజిల్లా ఇల్లెంద గ్రామంలో ఈ రోజు రు 75,000 విలువ చేసే టెలిఫోన్ ఎక్స్‌ఛేంజ్ ఈ నెల 20 న నెలకొల్పారు ఈ ఎక్స్‌ఛేంజ్ ఖమ్మం ఎక్స్‌ఛేంజ్‌తో కలిపారు ప్రస్తుతం ఇక్కడ 15 టెలిఫోన్లు మాత్రం పని చేస్తున్నవి జూన్ నెలలో ఇంకో 10 టెలిఫోనులు నెలకొల్పుతారని తెలుస్తున్నది (స్వవి)

'బ్లిట్జ్' పత్రికపై హక్కుల తీర్మానం

సమాధానం పంపేందుకు సంపాదకునికి 6 వారాల గడువు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28

లోక్‌సభలో ప్రజాసోషలిస్టు సభ్యుడు శ్రీఖుస్వక్త్‌రాయ్ బొంబాయి నుంచి వెలువడేవారపత్రిక 'బిట్జ్'పై ప్రతిపాదించిన హక్కులతీర్మానంపై తన నివేదికను సమర్పించడానికి హక్కుల సంఘం వ్యవధికోరింది వచ్చే పార్లమెంటుసమావేశం మొదటి వారంలోని ఆఖరిరోజున తమ నివేదికను సమర్పిస్తామన్నారు

'బ్లిట్జ్' పత్రిక సంపాదకుడు శ్రీ ఆర్. కె కరంజియా జబ్బుగా వున్నందువల్ల. తన సమాధానాన్ని తెలియచేయటానికి అరు వారాల వ్యవధి కోరాడని, ఈ వ్యవధి నివ్వడానికి అంగీకరించామని లోక్‌సభకు సమర్పించిన నివేదికలో అన్నారు.

ఈ హక్కులతీర్మానం ఆచార్య కృపలానీ రక్షణవద్దుపై చేసిన ప్రసంగాన్ని 'బ్లిట్జ్'లో ప్రచురించడంలో సభా హక్కులకు భంగం కలిగేరీతిని వ్రాయబడినందువల్ల ప్రజా సోషలిస్టు పార్టీ సభ్యుడు ఆరోపించాడు.

'బ్లిట్జ్' ఢిల్లీ విలేకరి పంపిన వార్తను వ్యాచురించినా సంపాదకుడు దీనికి తనే పూర్తి బాధ్యత వహించారు. అయినప్పటికి యీ విలేకరికి కూడా మీ వార్తను ప్రచురించడంలో బాధ్యత ఉన్నదని హక్కులసంఘం అభిప్రాయపడింది. ఆ విలేకరి తన సమాధానాన్ని పంపించాడానికి అరు వారాలు వ్యవధికోరాడు.

కాని హక్కుల సంఘం నిరాకరించింది మే 5 లోగా తనసమాధానాన్ని పంపాలని ఆదేశించింది.

డిగాలీ వ్యతిరేక తిరుగుబాటు నాయకుల ఏరివేత

ప్రశాంత వాతావరణం ఏర్పడిందని సమాచార మంత్రి ప్రకటన

అల్జీర్స్, ఏప్రిల్ 28

డిగాలీకి వ్యతిరేకంగా తిరుగుబాటు లేవదీసినవారి నందరినీ ఏరి పారేసే కార్యక్రమాన్ని ఇక్కడ ఆరంభించారు. రాత్రి 9 గంటల నుంచి తెల్లవారేంత వరకు కర్ఫ్యూ విధించారు.

పోలీసులకు సోదాచేసే అధికారాలు ఇచ్చారు ఈ అధికారాలను ఆధారం చేసుకుని యీ తిరుగుబాటులో పాల్గొన్న 400 మంది పేరులను సోదా చేయటానికి యీ పోలీసులు వెళ్ళారు

సైన్యంలోను, వైమానిక దళంలోను కూడా తిరుగుబాటు దార్లను తొలగించడానికి ఇదే సమయంలో పారిస్‌లో కూడా ఉత్తరువులు ఇచ్చారు

ఈ తిరుగుబాటులో పాల్గొన్న గాలి గుమ్మట దళాలు కనబడటం లేదు వారంతా కొండలలోకి పారిపోయారనే వాదంతు లున్నాయి

అల్జీరియాలో సాధారణ పరిస్థితి ఏర్పడగానే, కొందరు గాలిగుమ్మట దళాధికారులు దక్షిణ ప్రాంతాలకు పోయినట్లు, అయితే వారిని ప్రభుత్వ అనుకూల సైన్యాలు ఎదుర్కొని, జెరాల్డాలోని తమస్థావరాలను వెళ్ళిపొమ్మని ఒప్పించినట్లు అధికార వివరణ కర్తయం జాక్విస్ కూప్‌డి ప్రెజాక్ అన్నాడు

నిన్న రాత్రి అల్జీర్స్‌లో విధించిన కర్ఫ్యూన్ ఉత్తరువులు అందరికి సమానంగానే వర్తించాయి అల్జీర్స్‌కు అలస్యంగా చేరిన విమానాలన్నీ, విమానాశ్రయ బస్సులు వచ్చి ప్రయాణికులను హోటళ్ళకు, తమ నివాసాలకు చేర్చేంత వరకు. విమానాశ్రయంలోనే వేచి ఉండవలసివచ్చింది

ప్రశాంతంగా ఉన్న నగరాన్ని పోలీసు దళాలు కాపలకాస్తున్నాయి నగర శివార్లకు పోయే మార్గాలను సాయుధ మోటారు శకటాలు అడ్డగిస్తూ నిలిచాయి.

అల్జీరియా వైమానిక దళాధిపతి జనరల్ పెర్రిబిగాట్‌ను, రక్షణ ఇచ్చి పారిస్‌కు పంపించారు.

కాన్‌సెంటయిన్ సేనాధిపతి జనరల్ మేరీ-మైకేల్ గోరాడ్‌ను కూడా పారిస్‌కు పంపించారు. ఒకప్పుడు ఇతను తిరుగుబాటు దారుతో చేరాడని తిరుగుబాటుదార్లు ప్రచారం చేశారు

మొన్న పగలలా ప్రజలంతా పోలీసు స్టేషనవద్ద 'క్యూ'లలో నిలబడి తమ తుపాకులన్నీ అప్పగించేశారు

అల్జీర్స్ పురపాలక సంఘాన్ని రద్దు చేసేసి, ఒక సంఘాన్ని నామినేట్ చేశారు.

తృతీయ ప్రణాళికలో పశువుల భీమా పథకం

రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వ సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28

తృతీయ ప్రణాళికా పథకాల పశువుల నమూనా భీమా పథకాలను పెర్పరచవలసిందిగా వివిధ రాష్ట్రాలకు కెంద్ర ప్రభుత్వం సూచించింది.

లోక్ సభలో శ్రీ రామకృష్ణ గుప్తా ప్రశ్నకు జవాబు చెబుతూ, యీ విషయాన్ని నేడు కేంద్ర వ్యవసాయ శాఖమంత్రి శ్రీ పి. యస్. దేశ్‌ముఖ్ తెల్పారు.

పరిశ్రమలకు ఖనిజ సంపద అత్యావసరం

శ్రీ శేషగిరిరావు వివరణ

హైదరాబాదు, ఏప్రిల్ 27

అన్ని పరిశ్రమలకు ఖనిజ పరిశ్రమలు గుర్తించడం నేటికి జరిగిందని ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ శాఖ అధిపతి ప్రొఫెసర్ హెచ్ ఎస్ శేషగిరిరావు

దక్కన్ భూగర్భ విజ్ఞాన ఖనిజ సమావేశానికి శ్రీ శేషగిరిరావు అధ్యక్షత వహించారు. గనుల పరిశ్రమ ప్రాధాన్యతను అందరూ గుర్తించారన్నారు ఆంధ్ర ప్రదేశ్‌లో సహజ సంపద అపారంగా వుంది దేశంలో కెల్లాగనులు విస్తారంగావున్న రాష్ట్రంగా ఆంధ్రను లెక్కవేయవచ్చు రాష్ట్రంలో బొగ్గు, ఇనప ఖనిజం మాంగనీస్ ఖనిజం, బాక్సైట్, అసెస్టాస్, బైరాసుద, గ్రాఫైట్స్ పరిశ్రమలకు సరఫరా చెయగలిగినంత పుష్కలంగా పై ఖనిజాలు లభ్యమవుతాయి కొన్ని ఖనిజాలను ఎగుమతి కూడా చేయవచ్చు రాష్ట్రంలో బంగారు, రాగి ఖనిజాలు బాగా దొరుకుతాయి. గనుల అభివృద్ధికి శాస్త్రీయమైన క్రమబద్ధమైన పద్ధతిని అవలంబించాలి.

ఇందునిమిత్తం ఖనిజ అభివృద్ధి సమాఖ్య నెర్పరచడం హర్షించ దగ్గ విషయం-అని శ్రీ శేషగిరిరావు

"భూ పదార్థ విజ్ఞాన శాస్త్రం ఇటీవల సాధించిన అభివృద్ధి" అనే అంశంపై ఒక చర్చా గోష్ఠిని కూడా ఈ సమావేశం సందర్భంగా ఏర్పరచారు.

కేంద్ర గిడ్డంగి సంస్థ కార్యక్రిలాపాళ్ళు

3వ ప్రణాళిక కాలంలో 50 క్రొత్త గిడ్డంగుల నిర్మాణం జరిగితీరాలి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27

కేంద్ర గిడ్డంగి సంస్థ క్రొత్తగా 35 సాధారణ గిడ్డంగులనూ, 20 ప్రత్యేకంగా కూరగాయలు, పండ్లను వుంచటానికి చలవ గిడ్డంగులను 3వ పంచవర్ష ప్రణాళికా కాలంలోగా నిర్మిస్తుందని తెలియవస్తుంది

క్రొత్తగా గిడ్డంగుల నిర్మించటానికి ఉచితమైన స్థలాలకోసం 20 కేంద్రాలను ప్రాథమికంగా పరిశీలించటం జరిగినట్లు గూడా తెలుస్తున్నది

ఈ సంస్థ రెండవ పంచవర్ష ప్రణాళికా కాలంలో నూతనంగా 40 గిడ్డంగులను నిర్మించాలనే ఆశయాన్ని సఫలీకృతం చేసుకున్నది

దేశంలో అన్ని రాష్ట్రాలలోనూ, ఈ గిడంగుల నిర్మాణం జరుగుతుందని ఈ సంస్థ తెలియజేస్తున్నది

అమెరికా హాస్యం ఒక పరిశీలన

శ్రీ యస్. కృష్ణన్ ప్రసంగం

గుంటూరు, ఏప్రిల్ 28

"అమెరికన్ల హాస్యం వారి వ్యంగ్య ధోరణిలో ప్రస్ఫుట మవుతుంది అమెరికా సాహిత్యం సుప్రసిద్ధ హాస్య రచయితల పుట్టు" అమెరికా సంయుక్త రాష్ట్రాల పరస మందిరంలో యిటీవల "అమెరికా సాహిత్యం-ఒక పరిశీలన" అనే శీర్షికతో ఉపన్యాసాలు ఏర్పాటయిన సందర్భంలో ఒక కార్యక్రమంలో శ్రీ యస్ కృష్ణన్ యు యస్ ఐస్ (మద్రాసు) పై విధంగా అన్నారు

అమెరికా సంయుక్త రాష్ట్రాల పరస మందిరం డైరెక్టరు శ్రీ సి జనార్దన్ అతిథికి స్వాగత మిచ్చారు

శ్రీ కృష్ణారావు ఇలా ఉపన్యసించారు "హాస్యం పరమ నిగూఢ ప్రాతత్వాన్ని నిక్షిప్తం చేసుకుని వుంటుంది అరహాస్యం ఇది అని నిర్ణయించలేము అమెరికా నాగరికతలో : నికి ఒక ప్రత్యేక పొందిక్, నలుగురిని చూడి వారు స్వేచ్ఛగా సాహసవంతులు. సారా బెంజమిన్ ఫ్రాంక్లిన్, అబ్రహాం లింకన్ల చలోక్తులు మార్క్ ట్వేన్ వంటి ఇంకొకడు కనిపించలేదు యు యస్ గారి కృతజ్ఞత ముగిసినది.

ధరలు

హైదరాబాద్ ధరలు

[కొత్తూరు సీతయ్యగుప్త]

ఫోన్ : (4255)

100 కిలోగ్రాముల తూకంలో

శుక్రవారం, 28-4-1961

వన్నబియ్యం పా॥	66-00	75.00
సన్నబియ్యం కా॥	62-00	68.00
ముతక బి॥	53-00	54.00
అక్కుళ్ళు(కా॥)	55-00	57.00
అక్కుళ్ళు (పా॥)		
19 నెంబరు బి॥	54.00	57.00
నూకబి.	50-00	51.00
24 న్మం. బి॥	66.00	67.00
యస్.కె.కె. బి॥	62.00	65.00
కుసుమ బి॥	57.00	60.00
డి. బి.	59.00	60.00
కె. 12 బి॥	59.00	60.00
తెల్ల జొన్నలు	36.00	39.00
చప్పి జొన్నలు	29.00	34.50
పచ్చ జొ॥	33.00	34.50
పసుపు	94.00	96-00
కందులు	40.00	48.00
ఎర్ర కందులు	37.00	40.00
పెసలు	53.00	56.00
మినుములు	50.00	56.00
పెసగలు	43.00	46.00
ఉలవలు	32.00	32.25
బెల్లం	24.00	34.00
మిర్చి	120.00	150.00
చింతపండు	60.00	72.00
ఉలిగడ్డ	7.00	13.00
గోధుమ	51.00	56.00
ఎర్ర గోధుమ	42.00	48.00
మక్క గోధుమ	54.50	55.00
శనుములు	54.00	55.00
నువ్వులు	130.00	150.00
ఇలాచివలుకు	75.00	87.00
,, పెద్దది	115.00	—
అముదాలు	60.00	65.20
పత్తిగింజలు	34-50	36.50
నూనె 10 కి.గ్రా	22-00	—
పెద కందిపప్పు	55.00	56.00
చిన్నకందిపప్పు	51.00	52.00
మినప పప్పు	72-00	73.00
పెసరపప్పు	70-00	74.00
పెసగ పప్పు	53.00	54.00
శనిశెనగపప్పు	47.00	49.00
లంకపప్పు	36.00	39.00
ధనియాలు	85.00	95.00
ఇలాచికాయ	65.00	72.00

దెబ్బడ భూమయ్య నారాయణ

వండి బెలగా

సిద్ధంబర్ బజార్

(ఫోన్ : 5260)

తేజాపు బంగారం	142-50
కిసాన

బీద విద్యార్థులకు మధ్యాహ్న భోజనం

జిల్లా విద్యాశాఖాధికారిచే ప్రారంభోత్సవం

పెంటపాడు, ఏప్రిల్ 28

"ఈనెల 22న పెంటపాడు పంచాయతీ సమితిలోని రోళపాడు గ్రామమునందు బీద విద్యార్థులకు ఉచిత మధ్యాహ్న భోజన పథకం ప్రారంభోత్సవము పశ్చిమగోదావరి జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ యు. యస్. బాబాజీ బి ఎ బియిడి చే ప్రారంభోత్సవము చేయబడెను. నత్రరు గ్రామమునందు సుమారు 20 బస్తాల ధాన్యము సమితి స్కూళ్లలో యిన్స్పెక్టరైన శ్రీ యస్ సూర్యనారాయణచే గ్రామస్థుల ఉపాధ్యాయుల సహకారముతో పోగుచేయబడెను శ్రీ కోటగిరి సుబ్బారావు అధ్యక్షతన సభ జరిగినది విద్యాశాఖాధికారి డివ్యాటి యిన్స్పెక్టరు గ్రామస్థులు చేసిన కృషిని మెచ్చుకుని గ్రామస్థుల సహకారము బాధ్యత నిర్వహించి విద్యావిధానము అమలు పరుచుటలో వారితోడ్పాటు గురించి ఉపన్యసించారు.

విద్యా విధానములో తగు అభివృద్ధికి ప్రజలేయెక్కువ విరాళములు నిచ్చి కృషి చేయవలసిని ప్రతి పనీ ప్రభుత్వము చేయుటసాధ్యముకాదని బోధించిరి బ్లాక్ డెవలప్ మెంటు ఆఫీసరు సమితి సిబ్బంది మరియు గ్రామ పెద్దలు సభకు హాజరయి తగు సలహాల నిచ్చిరి."

సాంఘికసేవ, ఆర్థికవిషయ సేకరణ శిబిరప్రారంభం

మచిలీపట్నం, ఏప్రిల్ 28

భారతప్రభుత్వ వ్యవహారాల శాఖ వారి ఆదేశానుసారము, బందరు ఆంధ్రజాతీయ కళాశాల "ప్రణాళికాపదన్సు" సాంఘిక సేవాదళముల సంయుక్త యాజమాన్యమున, పెడన గ్రామములో (బందరుకు 8 మైళ్ళలో వున్నది) సాంఘిక సేవ, ఆర్థిక విషయ సేకరణ శిబిర నిర్వహణ ప్రారంభోత్సవము జరిగింది. గత ఆదివారంనాడు జరిగిన ఈ సభకు గూడూరు బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ విద్యావారి జాగభూషణాచార్యులు అధ్యక్షత వహించారు.

వ్యవహారిక సదస్సు డైరక్టరు శ్రీ యస్. అవధాని. శిబిరములో పాల్గొనుచున్న 50 మంది కళాశాల విద్యార్థులకు, ఆర్థిక విషయ సేకరణ [illegible] సేవలందించి [illegible]

అధ్యక్షులు శ్రీ నాగభూషణాచార్యులు విద్యార్థులు శ్రమదాన ద్వారా, పెడననుండి గూడూరు పోవు రస్తాలో ఆటకోడువద్ద మట్టిరోడ్డు నిర్మించవలసిందిగాను, దేశాభివృద్ధికి [illegible] పడవలసిందిగాను ఉద్బోధించి [illegible]

[illegible] సాయంకాలం జరిగిన [illegible] బందరు మాజీ పుర [illegible] శ్రీ కోళ్ళపర్తి నరసింహం [illegible] వహించారు వారు [illegible] దేశాలలో తన [illegible] శాలు వివరించారు [illegible] శాస్త్రి భారత [illegible] వివరించి, [illegible] వర్ష వ్యవహా [illegible] పాదించిన [illegible] భంగించి, [illegible] దారిద్ర్య విద్యా [illegible] ప్రధాన కార్యదర్శి. శ్రీ సబ్బారపు చెల్లారావు సహాయకార్యదర్శి; శ్రీ ఈసరపు రామం కోశాధికారి: శ్రీ కిరమూర్తి నారాయణ శ్రీయుతులు మోటుపల్లి శ్రీ రామమూర్తి, జి అప్పల నర్సయ్య, కొయ్యాన అప్పారావు లు కార్యవర్గ సభ్యులుగా ఎన్నుబడిరి.

[illegible]గారెడ్డి వనితామండలి [illegible]ర్షికోత్సవం

[illegible]గారెడ్డి, ఏప్రిల్ 28

[illegible]గిన సంగారెడ్డి వనితా [illegible] వార్షికోత్సవంలో [illegible]యితీ సమితి అధ్యక్ష [illegible]ంద్రారెడ్డిగారిచే ఎన్నికబడినకు [illegible] అనేకులు [illegible]

[illegible] ఏప్రిల్ 27 [illegible]యితీ సమితి [illegible]రోడ్డు నిర్మా [illegible] 30,000 లు

5 గురు పాకిస్తానీల నిర్బంధం

అనుమతి పత్రాలు లేకుండా ఇండియాలో ప్రవేశం

కలకత్తా ఏప్రిల్ 27

ప్రవేశానుమతి పత్రాలు లేకుండా ఐదుగురు పాకిస్తానీయులు పశ్చిమ బెంగాల్‌లో గొడగారినదిలోనుంచి ఇండియాలోకి వస్తూండగా పోలీసులు నిర్బంధించినట్లు ఇక్కడకు సమాచారం అందింది. వారివద్ద నర్వేపరికరాలు గూడా ఉన్నాయి. ఎండిపోయిన నదిలోనించి అక్రమంగా ఇండియాలో ప్రవేశిస్తుండగా యీ అరెస్టు జరిగింది. అరెస్టయిన వారంతా రాజషాహి సర్వేబృందంలోని వారమన్నారు వారి వెనుకనే, ఒక పడవలో మరి కొందరు గూడా రాదలచినట్లుంది గాని, ఇండియా పోలీసులను దూరంలో నించి చూచి వెనక్కు తిరిగి పారిపోయారు.

స్వతంత్ర దేశంగా సిర్రాలియోన్

ఫ్రీటౌన్‌సిర్రాలియోన్, ఏప్రిల్ 27

సిర్రాలియోన్ స్వతంత్ర సార్వభౌమాధికారంగలదేశ గంగారూపొందింది బ్రిటిష్ కామన్వెల్తులో యీ దేశం భాగస్వామిగా ఉంటుంది. 150 ఏండ్ల బ్రిటిష్ పరిపాలన నిన్న అరరాత్రితో అంతమై పోయింది.

ప్రజలంతా ప్రార్థనలు చేశారు ఉత్సాహాన్ని ప్రదర్శించారు. 15 వేలమంది ప్రజలు అర్ధరాత్రివేళ క్రీడాస్థలిలో 5 నిమిషాలు నిలబడి ప్రార్థనలు చేశారు.

వేతనాల సంఘం సిఫారసులు

చక్కెరమిల్లుల్లో వెంటనే అమలుచేయాలని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27

కేంద్ర చక్కెర వేతనాల సంఘం సిఫారసులను దేశంలోని చక్కెర మిల్లులన్నీ వెంటనే అమలుచేయాలని భారత చక్కెరమిల్లుల సంఘం విజ్ఞప్తిచేసింది.

పార్లమెంటులో ఆహార మంత్రి శ్రీ యస్ కె. పాటిల్ చక్కెర ఎగుమతులకు ప్రోత్సాహమిస్తామనీ, చక్కెర వస్తువులపై ఎక్సైజు సుంకాన్ని తగ్గిస్తామనీ ప్రకటించిన ఫలితంగా పై సంఘం దేశంలోని చక్కెర మిల్లులకు యీ సూచన ఉన్నది.

అల్యూమినియం గుమాస్తాల సంఘం

నూతన కార్యవర్గం ఎన్నిక

రాజమండ్రి, ఏప్రిల్ 27

స్థానిక అల్యూమినియం గుమస్తాల సంఘం 4వ వార్షిక సమావేశం ఆదివల విజ్ఞాన ట్యుటోరియల్ కళాశాలలో జరిగింది

శ్రీ మోటుపల్లి శ్రీరామమూర్తి సభకధ్యక్షత వహించారు

కార్యదర్శి నివేదికను ఆమోదించిన పిమ్మట యీ క్రింది కార్యవర్గాన్ని మరు సటి సంవత్సరానికి ఎన్నుకొన్నారు

అధ్యక్షుడు: శ్రీ వడ్డెవెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి. శ్రీ సబ్బారపు చెల్లారావు సహాయకార్యదర్శి; శ్రీ ఈసరపు రామం కోశాధికారి: శ్రీ కిరమూర్తి నారాయణ శ్రీయుతులు మోటుపల్లి శ్రీ రామమూర్తి, జి అప్పల నర్సయ్య, కొయ్యాన అప్పారావు లు కార్యవర్గ సభ్యులుగా ఎన్నుబడిరి.

రాజమండ్రి హిందీ ప్రచార విద్యాలయ ద్వితీయ వార్షికోత్సవం జరిగిన సందర్భంలో తీసిన చిత్రం కూర్చున్నవారిలో నభాధ్యక్షులు శ్రీ ఏ. బి. నాగేశ్వరరావు, విద్యాలయ ప్రధాన అధ్యాపకులు కవ్వగంటుల నత్యనారాయణ, హిందీ ప్రచార మండలి అధ్యక్షులు జి ఆర్. త్రివేది, దీపిక సూర్యప్రకాశరావుగారలున్నారు.

కలకాలపు పరమ రహస్యం!

వలకలూరు, ఏప్రిల్ 28

గుంటూరు పట్టణానికి దగ్గరలో నున్న వలకలూరు గ్రామం అకస్మాత్తుగా యాత్రిక తీరంగా మారింది ఈ గ్రామంలోని ఒక బావిలో నీరు త్రాగినంత మాత్రాన్నే సర్వరోగాలు నివారించే శక్తి గలిగివున్నదని తెలుస్తున్నది!

అసలు కథ ఇది. గ్రామీణుల్లో ఒకరికి శంకరుడు ప్రత్యక్షమై తను ఈ గ్రామంలో ఒక బావిలో వెలసియున్నాననీ, ఆ బావి నీరు త్రాగిన వారికి సర్వరోగాలూ నివారిస్తాననీ, ఆ బావి నీళ్ళన్నీ తోడివేయబడివట్టి పోయిన తరవాత శివలింగ దర్శనం కాగలదని సెలవిచ్చారట! నిజంగా అలాగా జరిగిందట. శివ లింగాన్ని బావినుండి బయటకి తీశారు. వందిరి ఒకటి నిర్మించి అక్కడ లింగాన్ని వుంచారు ఆ బావి తీర్థాన్ని యాత్రికులు సేవించి శివలింగానికి ప్రదక్షిణలు చేస్తున్నారట!

నిరీశ్వరుల వాదం ఇలావున్నది: ప్రక్కనే వున్న మర్రిచెట్టు ప్రేళ్లు బావిలోకి వొచ్చుకొని పోయాయి అంతేగాక బావిలో నీరు అనేకలోహాలతో సమ్మిశ్రమై ఔషధీయుల్యంగా వున్నది అందువలన రోగనివారణ మవటానికి అస్కారం వున్నది.

ఉభయుల వాదవత్రివాదా లెలావున్నప్పటికీ ఆ బావి నీరు త్రాగిన వారికి రోగాలు తగ్గుతునే వున్నవట! (స్వ వి)

గుంటూరులో అధికోష్ణం: వడగాడ్పులు

గుంటూరు, ఏప్రిల్ 28

ఈ పట్టణంలో వారంరోజులుగా అత్యుష్ణంగా వున్నది. ఎండవేడిమి 105 డిగ్రీల నుండి 112 డిగ్రీల వరకూ ఉన్నది.

వడగాడ్పులు తీవ్రంగా వీస్తున్నవి ఉదయం 11 గంటలనుండి సాయంత్రం 6 గంటలవరకూ వీధులో జనసంచారం శూన్యం. అనువత్సర్లో శస్త్రచికిత్సలు చేయటం చాలా కష్టమవటంవల్ల శాస్త్రాలికంగా అవిశేరు ఏమైనా ఈ సంవత్సరం వేసవి భయంకరంగావిరుచుకపడ్డట్లు తోస్తున్నది. (స్వ వి)

త్యాగరాయ కృతులను ప్రచురించాలి

జిల్లాపరిషత్ అధ్యక్షుని సూచన

హైదరాబాద్, ఏప్రిల్ 27

కర్నాటకసంగీతంలో అభిలాష గలవారి సౌకర్యార్థం, ఇంతవరకు ప్రచురించబడని- త్యాగరాయకృతులను ప్రచురించేందుకు ప్రభుత్వ సంగీత కళాశాలవారు పూనుకోవాలని, జిలాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ యం. యస్ లక్ష్మీనరసయ్య. నిన్న త్యాగి త్యాగరాజ మహోత్సవాల సందర్భంలో జరిగిన సభకు అధ్యక్షత వహిస్తూ. సూచించారు.

ఈ సభలు మూడురోజులు జరుగుతాయి.

కర్నాటక సంగీతం దక్షిణాదివారా ప్రసిద్ధి చెందింది. విద్వాంసులు భక్తిశ్రద్ధలతో వీటిని గానం చేయడానికి పూనుకొంటేనే యీ సంగీతంలో ప్రాముఖ్యతను సంపాదించడానికి వీలుంటుంది.

కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ జి యస్. దంతాలే అతిథులకు స్వాగతం చెప్పారు,

ఆంధ్రప్రదేశ్‌లో మూడు సంగీత కళాశాలలున్నాయి. విజయవాడ నగరంలలో రెండు, మూడవ హైదరాబాదులో ఉన్నది. [illegible]రం శ్రీమతి సి వరలక్ష్మి జరిగింది శ్రీ ఎ మిలి [illegible]దేలు, శ్రీ యస్. వి [illegible] ప్రక్కవాయిద్యాలు [illegible]

కలిసి పనిచేయాలి

కార్మికులకు ఆహ్వానం

కలకత్తా, ఏప్రిల్ 28

[illegible] కార్మికులు కలిసి పనిచేయాలని [illegible] ఆహ్వానించారు. [illegible] కార్మికులు [illegible] ఆహ్వానించారు. [illegible] కార్మికులు [illegible] ఆహ్వానించారు. [illegible] కార్మికులు

పంచాంగం

శనివారం

29 ఏప్రిల్, 1961

శ్రీ ప్లవనామ సం॥ర వైశాఖ శుద్ధ చతుర్దశి రాత్రి 12.55 వరకు, చిత్త వూర్తి, వర్జ్యం పగలు 1-38 మొదలు 3-16 వరకు.

(నృసింహ జయంతి)

వ్యాపారస్తులకు:- వెండి బంగారాలు తేజి, ప్రతి నూలు తేజి, నూనె దినుసులు తేజి, చింతపండు బెల్లం, నిలకడ, పసుపు, మిర్చి తేజి. ధాన్యాలు, అపరాలు నిలకడగా ఉండును.

రైతులకు:- యీ దినం ఏ పనులు ప్రారంభించుటకు అనుకూలము కాదు. కలహాలు రావచ్చు. అగ్ని భయము రాకుండా జాగ్రత్తపడాలి.

మంచిచెడ్డలు:- విద్యా వ్యాసంగాలకు, రచయితలకు, పత్రికాధిపతులకు, మీటింగులకు హాజరగుటకు, నౌకర్లను పెంచుటకు, నూతన పరిచయాలకు, డబ్బు లావాదేవీలకు స్వేచ్ఛలేపనీకు, అధికార్లను కలుసుకొనుటకు మంచిది.

అదృష్టసంఖ్యలు:— 2-9-8.

ఆంధ్రభూమి

శనివారం, 29 ఏప్రిల్ 1961

తిరుగుబాటు తరువాత

అల్జీరియా మాజీ సైన్యాధిపతుల తిరుగుబాటు ప్రారంభమైనట్లే పరిసమాప్తమైంది. పారిస్ పై జైత్రయాత్రను సాగింప సంకల్పించిన జనరల్ చాలీ ప్రభృతులు లొంగిపోవలసి వచ్చింది. రాజధానిని ముట్టడించడంతో అల్జీరియా పూర్తిగా తమ వశం అవుతుందని ఆశించిన తిరుగుబాటు సేనానులకు తీవ్ర ఆశాభంగం కలిగింది. అల్జీరియా తిరుగుబాటు విఫలం కావడానికి ప్రధాన కారణం తిరుగుబాటు దారులకు ఫ్రాన్సులో మద్దతు లేకపోవడమే. జనరల్ డిగాల్ అధికారంలోకి రావడానికి అనుకూలమైన పరిస్థితులను కల్పించ కలిగిన అల్జీరియా మాజీసేనానులు స్వయంగా అధికారం పొందడానికి అనువైన పరిస్థితులను కల్పించుకొనలేకపోయినారు. అందువల్లనే తిరుగుబాటులో ప్రముఖ పాత్రను వహించిన మాజీ సేనానులు అల్జీరియా నుంచి పారిపోయినారు. ఫ్రెంచి సైన్యంలో జనరల్ డిగాలీలు, మార్షల్ పెటైన్‌లు వున్నారని మరొకసారి ఋజువైంది.

అల్జీరియా జాతీయవాదులు, తిరుగుబాటు కాలంలో ప్రశాంతంగా వుండటం వల్ల, తిరుగుబాటును అణచివేయడం ఫ్రెంచి సైన్యానికి సులభం అయింది. అల్జీరియాలోని ప్రభుత్వ సైన్యం కూడా తిరుగుబాటు దారులతో చేరలేదు. జనరల్ డిగాల్ తిరుగుబాటును అణచి వేయడానికి వెంటనే పెద్ద ఎత్తున చర్యలు తీసుకున్నారు. తిరుగుబాటు వైఫల్యం నుంచి ఫ్రెంచి ప్రభుత్వం ఒక ముఖ్య విషయాన్ని గ్రహించవలసి వుంటుంది. అల్జీరియా స్వాతంత్ర్య సమస్యా పరిష్కారాన్ని వాయిదా వేయడానికి వీలులేదు. అధికార ప్రదానం ఒక పద్ధతిలో, సాఫీగా జరగవలసి వుంటుంది. కాంగోలో బెల్జియం అనుసరించిన విధానాన్ని అల్జీరియాలో ఫ్రాన్సు అనుసరిస్తే జనరల్ డిగాల్ ప్రభుత్వ మనుగడ ప్రమాదంలో పడవచ్చును. అల్జీరియా ప్రజల ముప్పు వాటిల్ల వచ్చునని సమర్పించిన వాగ్దానాన్ని ఎట్టి ప్రస్తుత తిరుగు విఫలమైనా తిరుగుబాటు శక్తులు పూర్తిగా అణగారిపోలేదు. అవకాశం లభించి పరిస్థితి అనుకూలించితే అల్జీరియాలోని ఫ్రెంచివారు కల్లోలాన్ని ప్రారంభించి అధికారం చేబట్టి స్వతంత్ర అల్జీరియాస్థాపనకు పూనుకోవచ్చును.

కాంగోలోని బెల్జియన్లు దక్షిణాఫ్రికాలోని శ్వేత జాతుల వారు, అల్జీరియాలోని ఫ్రెంచి వారు, కెన్యాలోని బ్రిటిష్ వారు అంతా ఒక కోవకు చెందినవారే. శతాబ్దాలుగా సామ్రాజ్యాలు ఏలి, శ్వేతేతర జాతులను కేవలం బానిసలుగా చూచిన శ్వేత జాతులవారు, పరిపాలనాధికారం నిన్నటి బానిసలకు అప్పగించి, వారి అధికారానికి లోబడి వుండటం సాధ్యంగాదు! అయినా ఈ పరిణామం అనివార్యం. ఫ్రెంచి వారు అల్జీరియాలో, అల్జీరియా పౌరులుగా వుండదలిస్తే, అల్జీరియన్‌ల అధిపత్యాన్ని అంగీకరించక తప్పదు. అల్జీరియన్‌లతో సహకరించక తప్పదు.

అల్జీరియా జాతీయవాదులు విభేదాలను విస్మరించి ఐకమత్యంతో వ్యవహరించకపోతే సమస్య ఎంతకపరిష్కారం కాదు. కాగా అల్జీరియాలోని ఫ్రెంచి వారు అల్జీరియన్ జాతీయ నాయకుల మధ్య ఎర్పడి వున్న విభేదాలను తీవ్రతరం చేయడానికి ప్రయత్నించవచ్చును. అల్జీరియా ప్రజలకు ఎవరు ప్రాతినిధ్యం వహిస్తారు? ఫ్రెంచి ప్రభుత్వం ఎవరితో సంప్రతింపులు జరపాలి? అధికారం ఎవరికిఅప్పగించాలి? అన్న ప్రశ్నల మీదనే శ్రీ ఫర్హత్ అబ్బాస్‌పర్గంధృష్టిని కేంద్రీకరించితే, సమస్యాపరిష్కారమే కష్టం కావచ్చును.

అల్జీరియా సమస్యా పరిష్కారంలో కాలహరణం ఫ్రాన్సుకు, అల్జీరియాకు హానికరం. శీఘ్రంగా అల్జీరియా స్వాతంత్ర్య సంప్రతింపులు ప్రారంభం కావాలి. తిరుగుబాటు వల్ల ఫ్రాన్సు వైఖరిలో మార్పు రాదని, అల్జీరియా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని పాలించ గలమని జనరల్ డిగాల్ ప్రకటించారు. శ్రీ ఫర్హాత్ అబ్బాస్ తన పక్షంతో తప్ప ఫ్రాన్సు ఇతర పక్షాలతో సంప్రతింపులు ప్రారంభించ రాదని వాదించడం కంటే తనే ఇతర పక్ష ప్రతినిధులతో సంప్రతింపులు ప్రారంభించి, ఫ్రెంచిప్రభుత్వంతో సంప్రతింపులు ప్రారంభించడానికి అఖిల అల్జీరియా ప్రతినిధి వర్గాన్ని సంఘటిత పరచడం అవసరం. జనరల్ డిగాల్ కూడా ఇందుకుప్రయత్నించాలి

డిగాల్ ప్రతికూల శక్తుల గాలింపు కార్యక్రమం అల్జీరియాలో ప్రారంభమైంది. ఫ్రాన్సులో నూ ఈ కార్యక్రమం కొనసాగ వచ్చును. కాని స్వతంత్ర అల్జీరియా అవతరణ సంప్రతింపుల ప్రారంభానికి యీ కార్యక్రమం అడ్డు రాకూడదు. ఫ్రాన్సు అధ్యక్షుడు సంప్రతింపులు తక్షణం ప్రారంభం కావడానికి చర్యలు తీసుకొనవలరని, అల్జీరియా ప్రజల మెగిసింది. సహాయింపులూ లేకుండా పాలించ గలరని ఆశిస్తున్నాము.

బస్తర్ పరిస్థితిపై సమగ్ర విచారణ అవసరం

బస్తర్ మాజీ మహారాజు నిర్బంధం నుంచి విడుదలైనారు. వారిని ఎందుకు నిర్బంధించారో, ఎందుకు విడుదల చేశారో మధ్య ప్రదేశ్ ముఖ్య మంత్రికి మాత్రమే తెలియాలి. ఏ అవాంతర పరిస్థితులను నివారించడానికి అని శ్రీ ప్రవీన్‌చంద్రభంజ్‌దియోను నిర్బంధించారో, మాజీ సంస్థానాధీశుని నిర్బంధంవల్ల అవాంతరపరిస్థితులే ఏర్పడినవి. నిరాయుధులైన ఆదివాసీలపై పోలీసులు కాల్పులు జరపడం, ఈ కాల్పులపై న్యాయ విచారణ జరిపించడానికి ముఖ్య మంత్రి శ్రీ కట్జూ నిరాకరించడం, ముఖ్య మంత్రి వైఖరిపట్ల అసమ్మతి తెలుపుతూ నలుగురు విధాన సభ కాంగ్రెసు సభ్యులు రాజీనామా ఇవ్వడానికి నిర్ణయించుకోవడం చరిత్ర గతమైన సంఘటనలు.

రాష్ట్రప్రభుత్వం న్యాయ విచారణ జరపకపోవడం వల్ల రాష్ట్ర ప్రజా సోషలిస్టు పార్టీ ఒక విచారణ సంఘాన్ని నియమించింది. ఈ కమిటీ సభ్యులు బస్తర్ వెళ్ళి, కాల్పులు జరిగిన ప్రాంతంలో విచారణజరిపి అధికారులను ఆదివాసీప్రతినిధులను కలిసి నివేదికను తయారు చేశారు. ఆదివాసీలను భయపెట్టడానికి ఈ కాల్పులు జరిగినవని, కాల్పులకు అవసరమే లేకుండెనని కమిటీ వారు అభిప్రాయపడినారు.

బస్తరు వ్యవహారంలో ముఖ్య మంత్రిమొదట్నుంచీ విపరీతమైన వైఖరిని అవలంభిస్తూ వచ్చారు. బస్తరు ప్రాంతంలో ప్రజ్వరిల్లిన అసంతృప్తి కారణాలను తెలుసుకొనడానికి ప్రయత్నించక ప్రజల్లో అసంతృప్తిని మాజీ సంస్థానాధీశుడు ప్రోత్సహిస్తున్నారని భావించి వారిని సంస్థానం నుంచి వెళ్లగొట్టారు. శ్రీ ప్రవీణ్ చంద్ర భంజ్‌దియో బస్తరులో ప్రవేశించరాదని ఉత్తరువు చేశారు. ఈ చర్యలు చాల వన్నట్లు వారిని స్థానభ్రష్టుని చేసి విజయచంద్రభంజ్‌దియోను బస్తర్ సంస్థానాధీశునిగా ప్రకటించారు.

బస్తరు సంస్థానం వాస్తవంగా ఆంధ్రప్రదేశ్‌కు చెందవలసింది. ఇటీవల ఆ ప్రాంతంలో జరిగిన ఆందోళన బస్తర్ను ఆంధ్ర ప్రదేశ్‌లో చేర్చాలని ఉద్దేశింపబడినట్లు తెలుస్తున్నది. అందుకే ముఖ్య మంత్రి శ్రీ ప్రవీన్‌చంద్రను తొలగించి శ్రీ విజయచంద్రను బస్తర్ సంస్థానాధీశునిగా నియమించియుండవచ్చును. శ్రీ కట్జూ విధానాలపై సమగ్రమైనవిచారణ జరపవలసిన అవసరంవుంది. జబల్పూర్ అల్లరులపై జరిపినట్లే, బస్తర్ పరిస్థితులపై కూడా కాంగ్రెసు అధిష్ఠానవర్గం విచారణ జరిపించడం అవసరం. మాజీ సంస్థానాధీశులు హెచ్చుమంది ఇతర రాజకీయ పక్షాలకు సన్నిహితంగా వున్నంత మాత్రాన కాంగ్రెసు ప్రభుత్వాలు వీరి సామాన్య పౌర హక్కులను సహితం హరించడంన్యాయ సమ్మతం గాదు; ధర్మబద్ధంగాదు.

ఆంధ్ర కాంగ్రెసులో బలాబలాల ప్రదర్శనకు మరొక అవకాశం

[ఒక ప్రత్యేక రాజకీయ విలేకరి]

ఆంధ్ర ప్రదేశ్ ఎన్నికల సంఘంలో ఏర్పడిన ఖాళీని భర్తీ చేయవలసిందిగా అఖిల భారత కాంగ్రెసు సంఘం అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ మల్లిఖార్జున పళ్లంరాజుకు వ్రాశారట. కాంగ్రెసు ఎన్నికలకు సన్నాహాలు చేస్తున్నది కాబటి అభ్యర్థుల నిర్ణయ కార్యక్రమం ప్రారంభం కావడానికి ముందుగా ఈ ఖాళీ భర్తీకావాలని కాంగ్రెసు అధ్యక్షుడు అభిప్రాయపడి వుండవచ్చును. ప్రదేశ్ ఎన్నికల సంఘంలో ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నుకున్న సభ్యులు 9 మంది వీరిలో ఒకరైన శ్రీ పళ్లంరాజు శ్రీ నిరోత్తమరెడ్డి రాజీనామా ఇవ్వగా ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడైనందువల, ఎన్నిక స్థానాలో ఒక ఖాళీ ఏర్పడింది. శ్రీ కృష్ణప్ప రాయబారం ఫలితంగా కుదిరిన ఒప్పందం ప్రకారం అయితే ఈ ఖాళీని శ్రీ పళ్లంరాజు శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డితో సంప్రతించి భర్తీ చేయవలసివుంది. మంత్రివర్గ విస్తరణపై అంగీకారం కుదరక పోవడంతో ఆ ఒప్పందం రద్దు అయినట్లేనని అప్పట్లో భిన్న వర్గంవారు అన్నారు. అంటే ఎన్నికల సంఘంలోని ఖాళీనిభర్తీ చేసే విషయంలో శ్రీ పళ్లంరాజు శ్రీ సుబ్బారెడ్డి సంప్రతింపులు అవసరం లేదు, ప్రదేశ్ కాంగ్రెశ్ సంఘం సర్వసభ్య సమావేశం ఈ ఖాళీస్థానానికి ఒక సభ్యుని ఎన్నుకోవలసి వుంటుంది. అంటే ప్రదేశ్ కాంగ్రెసు సంఘంలో బలా బలాలు తేల్చుకోవడానికి ప్రయత్నాలు జరగవచ్చును, ఇది అంత వాంఛనీయమైనపరిణామం కాదు. మంత్రివర్గ విస్తరణ వుండదు అని ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ స్పష్టం జేసిన తరువాత కాంగ్రెసు పక్షంలో కొంత ప్రశాంతత ఏర్పడింది, 1962ఎన్నికలకు పూర్వం ఏమీ జరగదనే అభిప్రాయం ప్రబలు నాయకులకు కలగడం వల్ల అందరూ పచ్చే ఎన్నికలను గురించే ఆలోచనలు చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షునికి అఖిల భారత కాంగ్రెసు అధ్యక్షుని వద్ద నుంచి ఎన్నికల సంఘం ఖాళీని భర్తీచేయమని సూచన వచ్చింది. అంటే పరిస్థితి తిరిగి మొదటికి వచ్చినట్లే.

ప్రదేశ్ ఎన్నికల సంఘం నిర్ణయాలు ఏకగ్రీవంగా వుండని సందర్భాల్లో కేంద్ర ఎన్నికల సంఘమే అన్ని విచారించి నిర్ణయం చేయనున్నప్పుడు ఎన్నికల సంఘంలో ఎందరున్నా ఎవరికి మెజారిటీ వున్నా ఒక్కటే కాబట్టి ఈ ఖాళీని భర్తీ చేయనందువల్ల ఎవరికి నష్టంలేదు. కాంగ్రెసు నిబంధనల ప్రకారం ఈ ఖాళీ భర్తీకావలసి వుంటే, శ్రీ కృష్ణప్ప రాజీపథకం ప్రకారం శ్రీ పళ్ళంరాజు, శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి సంప్రతించుకుని ఈ ఖాళీని భర్తీచేయవచ్చును.

అది సాధ్యం గానప్పుడు ఎన్నికల సంఘం సభ్యత్వాన్ని 8 కే పరిమితం చేస్తూ ప్రదేశ్ కాంగ్రెసు సంఘం సర్వసభ్య సమావేశం తీర్మానించ వచ్చును. ఈ నాడు ఎన్నికల సంఘంలో ఎవరి బలం ఎంతో చెప్పడం అంత సులభం గాదు. క్రిందటిసారి ఎన్నికలు జరిగినప్పుడు యూనిటి ప్రంటు అభ్యర్థులుగా ఎన్నికైన అయిదుగురిలో శ్రీ వి. బి. రాజు యూనిటి ప్రంటు వారితో పూర్తిగా ఏకీభవించడంలేదు. విరు యూనిటి ప్రంటులోనే వుంటే శ్రీ పళ్లంరాజు స్థానంలో యూనిటిప్రంటు అభ్యర్థి ఎన్నిక అయితేఅప్పుడు ప్రంటుకు మొత్తం సంఘంలో అయిదానాలు వుండవచ్చును. అటువైపు ఐదుగురుంటారు. కాబటి ఎన్నికల సంఘంలో ఏ వర్గానికి మెజారిటి ఒక్కటి కంటే ఎక్కువ వుండదు ఒక్క వోటు, మెజారిటితో జరిగే నిర్ణయాలకు కేంద్ర ఎన్నికల సంఘం ఎంత విలువ ఇస్తుందో సులభంగా ఊహించ వచ్చును.

అసలు ఈ సారి అభ్యర్థుల నియామకం కేవలం ఎన్నికల సంఘంనిధార్యులనుబట్టే జరగదు ప్రతి రాష్ట్రానికి కేంద్ర కాంగ్రెసు సంఘంవారు ఇద్దరు పరిశీలకులను నియమించారు. రాష్ట్ర కాంగ్రెసు సంఘంకూడా ప్రతి జిల్లాకూ ఒకరిద్దరు పరిశీలకులను నియమిస్తుంది. వీరందరి అభిప్రాయాలనూ, వివాదాస్పదమైన నియోజక వర్గాల విషయంలో విచారించిగాని కేంద్ర ఎన్నికల సంఘం అభ్యర్థులను ఖరారు చేయదు.

కాబట్టి ప్రదేశ్ కాంగ్రెసు నాయకులు ఖాళీస్థానం భర్తీ చేయడం విషయంలో పాతతగాయిదాలను పైకి తీసుకు రావడం అంత వాంఛనీయంగాదు

రాజీ మార్గంగా ఈ విషయాన్ని పరిష్కరించడానికి ఇరువర్గాల వారూ సుముఖంగా వున్నట్లు కన్పిస్తుంది. కాబట్టి ఖాళీ భర్తీసమస్య సులభంగానే పరిష్కారం అవుతుందని ఆశించవచ్చును.



బ్రిటన్‌లో సహకారోద్యమం

బ్రిటన్‌లో వినియోగదార్ల సహకారోద్యమం ప్రారంభమై శతాబ్దందాటిపోయినది. వేతనాలు చాలా తక్కువగా ఉండి జీవితం దుర్భరంగా ఉన్న 19 వ శతాబ్దం మధ్యలో ప్రారంభమైనది. యీ ఉద్యమం ఆ రోజులలో సహకార విక్రయశాలలు యజమానుల నిర్వహణలోనే ఉండేవి. ఫలితమేమిటి? అచేత్తో ఇచ్చే వేతనాలను ఈ చేత్తో వుచ్చుకొనడం.

అటువంటి పరిస్థితులలో శ్రామికుల సహాయానికి వాడకందార్ల సహకార సంఘాలు ఏర్పడినవి. నిజంగా శ్రామికులకు ఉపయోగ పడినవి. సమర్థవంతంగా పనిచేసినవి. అదివరకటి విక్రయశాలలు ఉప్పు తో సహా అన్నీ అమ్మేవి. వాటికి బదులు ప్రత్యేకం కొన్ని వస్తువులనే శ్రామికులకు అందుబాటులో ఉండే ధరలకు అమ్మేదుకాణాలు విడి విడిగా సహకార పద్ధతులలో ఏర్పడినవి. చిన్న చిన్న దుకాణాలద్వారా పలు రకాల వస్తువులను విక్రయించే కేంద్ర సహకార విక్రయశాల ఏర్పడినది. వ్యాపారస్థుని నిర్వహణలోని చిన్న దుకాణం కంటే బాగా పని చేసినవి ఈ విక్రయశాలలు.

మారిన పరిస్థితులు:- నేటి పరిస్థితులు మారినవి. సహకారోద్యమం నేర్చిన గుణపాఠాలను గ్రహించారు వ్యాపారస్థులు. వారుకూడా సొంతంగా కొత్త పద్ధతులను కనిపెటి అన్నీ సప్లయిచేసే డిపార్ట్‌మెంటల్ స్టోర్స్ వంటి వాటిని నెలకొల్ప నారంభించారు. బాగా తయారైన సిబ్బందిని ఏర్పాటు చేశారు. మేనేజర్లకు శిక్షణ ఇప్పించారు. సిబ్బందికి మంచి మంచి వేతనాలు ఇవ్వ నారంభించారు వీటన్నింటి ఫలితంగా సహకారోద్యమాని కొకసవాలుఏర్పడినది

నేటి కార్మికుని స్థితి ఎంతమెరుగుగాఉన్నా దారిద్ర్యం నుంచి శ్రామికులు బయటపడలేదన్న సంగతిని సహకార సంఘాలు త్వరగా అవగాహన చేసుకోలేక పోయినవి. ఈ నివేదికపట్ల ఉద్యమంతో పని చేసే కొందరు ఉత్సాహం ప్రకటించారు. సహకార వాణిజ్య నిర్వహణలోని ప్రజాస్వామ్యాన్ని వాణిజ్యం బాగా జరిగించాలనే నెపంతో బలిపెడుతున్నట్లు అనిపించినది మరికొందరికి.

ఆ తరువాత జరిగిన రెండు సహకార కాంగ్రెసు సభలలోను ఆ నివేదికను చర్చించాము. నివేదికలో కొంత భాగాన్ని ఆమోదించారు. మరికొన్ని సిఫార్సులను ఉద్యమంలో ఆయా సిఫార్సులకు సంబంధించిన వారి పరిశీలనకు పంపించారు. మరికొన్ని సిఫార్సులను సవరించి ఆమోదించారు.

మొత్తం మీద సంస్కరణ జరుగుతుంది. కనుకనేప్రజలకు ఉపయోగపడుతున్నది. బ్రిటన్‌లో సహకారోద్యమం.

> **శ్రీ మార్గరెట్ జర్జీ**
>
> నిజంగా ప్రజలకు ఉపయోగ పడినందున బ్రిటన్‌లో సహకారోద్యమం విజయవంతమైనది. సుస్థిరమైన, నిశ్చితమైన లక్ష్యాల సాధనకు కృషి చేయడం రెండోకారణం. వీటన్నింటి కంటె సమర్థవంతమైన వాణిజ్య నిర్వహణవిధానాన్ని సహకారోద్యమం చూపించడం యీ ఉద్యమం సక్రమంగా పని చేయగలగడానికి ప్రధాన కారణము.

1960 లో చిత్ర నిర్మాణం

1959 లో కన్నా 1960 లో చిత్రాలు ఎక్కువగా తయారైనాయి. 1959 లో 303 చిత్రాలు తయారయితే, 1960 లో320 చిత్రాలు తయారయినవి. దక్షిణాది లోనే ఎక్కువ చిత్రాలు తయారైనవి. మొత్తం 144 చిత్రాలు దక్షిణాదిన తయారైనవి. బొంబాయిలో 138 కలకత్తా 43 కథా చిత్రాలు అనగా క్రిందటేడాదికన్నా 2 తక్కువ తయారుచేసింది. కన్నడ, మళయాళం చిత్రాలు నిరుటికన్నా యీ ఏడాది రెట్టింపైనవి తెలుగు చిత్రాలు నిరుడెన్నో యీయేడూ అన్నే, తమిళంలో కొద్దిగా తగ్గుదల కనబడింది హిందీలో 120 చిత్రాలు తయారయినవి. ఇందులో 9 మద్రాసునుంచీ, 2 కలకత్తానుంచి,

ప్రదర్శనశాలలు ఎక్కువైనవి ప్రేక్షకులు ఎక్కువైనారు, కాని చిత్ర నిర్మాణం ఖర్చుమాత్రం తగ్గలేదు ఆర్థిక మాంద్యం, కళాకారులు తగినంతగా లేకపోవటం, ఖర్చుల పెరుగుదల ఎక్స్పోజుసుంకం, ఇవన్నీ నిర్మాతలకు బాధలు కల్పిస్తూనే ఉన్నాయి.

రాంబాబు.....

జనవాణి

పరిగణనలేని ప్రభుత్వ సర్వేయర్ శిక్షణ కోర్సు

అర్యా,

పరంగలు పటణంలో ఇండస్ట్రియల్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్‌ను ఆంధ్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నది. ఈ శిక్షణా కేంద్రంలో సర్వేయర్ల కోర్సు గూడా ఉన్నది 1960 జూలైతో అంతమయ్యే కాలంలో 60 మంది విద్యార్థులు యీ శిక్షణాలయంలో ఒకటిన్నర సంవత్సరాలకోర్సు పూర్తి చేశారు. విద్యాలయ శిక్షణానంతరం 6 నెలలు ప్రాక్టికల్ శిక్షణ గూడా వీరు పూర్తి చేశారు ఇదంతా జరిగి యిప్పటికి 8 నెలలు పై బడింది ఈ కోర్సు పూర్తిచేసిన వారికి వుద్యోగావకాశాలు విషయమై విద్యార్థి ప్రతినిధులు సాంకేతిక విద్యా డైరెక్టరును, విద్యాశాఖా డైరెక్టరును ఇటీవల కలుసుకోగా, ఆ కోర్సు యిత్తి వేయబడిందనీ, ఆ కోర్సుకు ప్రభుత్వ పరిగణనే లేదనీ సెలవిచ్చారు. ఈ విషయమై సాకల్యంగా చర్చించుటకు అవకాశం ఇమ్మని కోరగా అవకాశం లేదంటూ విద్యార్థి ప్రతినిధులకు దర్శనమైనా యివ్వకుండా త్రోసివేశారు.

ఏ ప్రభుత్వ విద్యాలయాలలో నిర్వహించే కోర్సులకు, ఆ ప్రభుత్వమే పరిగణన లేదని త్రోసివేయటం అత్యంత శోచనీయము సామాన్యుని పరిభాషలో చెప్పాలంటే ఇది ఒక విధమైన మోసమేకాగలదు ప్రభుత్వమే యీ విధంగా వ్యవహరిస్తే, యింక ప్రయివేటు సంస్థల విషయం వేరే చెప్పవలెనా?

విద్యామంత్రి గారు, విద్యాశాఖవారు అయినా ఈ విషయాన్ని సాకల్యంగా పునరాలోచించి, ఎత్తివేసిన యీ సర్వేయర్ల కోర్సుకు పరిగణనను పునరుద్ధరించి, యింతవరకు శిక్షణ పూర్తి చేసిన వారందరికీ సర్వేయర్ ఉద్యోగాలు యివ్వవలెనని కోరుచున్నాము.

బాధిత సర్వేయర్ విద్యార్థులు

* * *

విజయవాడ స్థానిక సమస్యలు

అర్యా

విజయవాడ పట్టణము [illegible] నుండి కృష్ణానది ప్రవహిస్తున్నప్పటికి విజయవాడ పట్టణము అనేక విధాల ప్రఖ్యాతి నార్జించిన పట్టణమైనప్పటికి, పట్టణములో యున్న పౌరులు దాహం తీర్చుకోవటానికి కావలసిన నీటి గురించి కూడా ఆలోచించుకోవలసిన స్థితిలో యున్నాము. అందులో వేసవి కాలము. మనిషికి కావలసిన కనీస సౌకర్యాలలో ఒకటైన నీరు, పటణ ప్రజలకు లభించటానికి ప్రభుత్వము యేరూపమైన సత్వర చర్యలనైనా సరే తీసుకుని నీటి సమస్యను పరిష్కరించటం యెంతైనా మంచిది. ప్రభుత్వ బాధ్యత అనికూడా మనవి చేస్తున్నాం. ముఖ్యంగా బీదలు నివసించే బాడవపేట, లబ్బీపేట, బాప్టిస్టు పాలెం, అజిత్ నగర్ కాలనీ, విద్యాధరపురం ప్రాంతం ప్రజలు అనేక రకాల బాధలు పాలవుతున్నారని కూడా ప్రభుత్వ దృష్టికి తీసుకు రాదలుస్తున్నాం. బీదలవటం వలన కూలి పనులు చేసుకోవటానికి ఉదయమే వెళ్ళాలి. కనీసం వంట వండుకొని వెళదాము అంటే నీటి చుక్క కరవు పించదు. ప్రభుత్వము, అధికారులు విజయవాడ పౌరులను యీ యెద్దడి నుండి కాపాడగలరని ఆశిస్తూ యీ వాస్తవాన్ని వారి తీసుకు రాలదలుస్తున్నాం.

యికపోతే "కుమ్మరి" కానే దా దా పు ఒక కుమ్మరివారు 18.3.[illegible] మనిషికి రూ 200.[illegible] పెట్టుకున్న విన[illegible] అనులు జరుగ[illegible]

ప్రభుత[illegible] పరి[illegible] లోను[illegible] అని[illegible]

పాములపాటి రామకృష్ణా[illegible]
కాంగ్రెస్ ప్రచారక సమితి కార్య[illegible]
విజయవాడ

* * *

తెల్లాపురం గ్రామమునకు రైల్వేస్టేషను [illegible]

అర్యా!

సంగారెడ్డితాలూకా [illegible] జాకునకు చెందిన [illegible] పురము ఈ గ్రామము [illegible] ణము చేయుటకు [illegible] గ్రామములో ఎప్పుడా[illegible] రైళ్ళలో ప్రయాణి[illegible] మా గ్రామము [illegible] దూరమునకు [illegible] స్టేషనునకు [illegible] బస్సులమీ[illegible] రాజధాని[illegible] దూరాన[illegible] స్థాని[illegible]

మళ్ళీ మిడుతల దాడి ప్రమాదం

:(o):

ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలపై వ్యవసాయశాఖా డైరెక్టర్ వివరణ

హైదరాబాదు, ఏప్రిల్ 27

ఈ సంవత్సరం మే-జూన్‌ల తరువాత భారత-పాకిస్తాన్లకు మరోసారి మిడతల ప్రమాదమున్నదని లండన్‌లోని అంతర్జాతీయా మిడతల నిర్మూలనపరిశోధనా కేంద్రం సూచించారని వ్యవసాయశాఖా డైరెక్టరు శ్రీ డి. వి. రెడ్డి ఇవాళ విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.

"ఒకసారిమిడుతలదాడి ప్రారంభమైతే ఆ దాడి ప్రభావం రెండు మూడేండ్లదాకా అది కొనసాగుతూనే ఉంటుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో నిరుడు మిడుతలు దాడి చేసి 9 జిల్లాలకు నష్టం కలిగించాయని వెల్లడించారు.

"ఈ మిడుతలు చాలాదూరం పరకు వ్యాపించి, యీ తొమ్మిది జిల్లాలలోను 50 రోజులు సంచరించాయి అయినా వ్యవసాయశాఖవారు తీసుకొన్న తక్షణ చర్యలవల్ల అంత విస్తారంగా నష్టం వాటిల్లలేదు.

8/50 ఎకరాలలోనివంటకు నష్టం వాటిల్లింది. దాడిచేసిన మిడుతల గుంపు చాలా పెద్దదైనానష్టంమాత్రం తక్కువగానే జరిగింది అని పేర్కొన్నారు.

ఈ సంవత్సరం మిడుతల దాడులు జరిగితే ఎదుర్కొన్న టానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సన్నద్ధంగా ఉన్నాయన్నారు. మిడుతల దాడులను అదుపు చేయటానికి కేంద్ర ప్రభుత్వం కొందరు అధికారుకు శిక్షణ ఇచ్చేందుకు ఒక పథకాన్ని తయారుచేసిందనీ రాజస్థాన్ ఇటీవల ఏర్పాటు చేసిన శిక్షణ కేంద్రంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఇద్దరు అధికారు కూడా ఉన్నారనీ వ్యవసాయ శాఖ డైరెక్టరు అన్నారు.

ఈ అధికారు రాష్ట్రంలోని ఇతర శాఖల అధికార్లకు శిక్షణ ఇస్తారు. మిడతలదాడి జరిగితే సమస్య ఎదుర్కొనడానికి దానివల్ల వీలవుతుందన్నారు.

క్రిమి సంహారక జేషధాలను కూడా నిల్వ చేసేందుకు అనేక కేంద్రాలలో ఏర్పాట్లు జరిగాయన్నారు.

[illegible] శ్రీ రెడ్డి ఇలా అన్నారు. ఒక చదరపుమైలు విస్తీర్ణంలో కనుక యీ మిడుతలగుంపు కాదిచేస్తే, రోజుకు 300 టన్నుల ఆహారధాన్యం నష్టపడుతుంది. నూరు చదరపుమైళ్ళపరకు మిడుతలదండు వ్యాపించిన సందర్భాలున్నాయి. ప్రస్తుతం 300 చ. మైళ్ళు కూడా వ్యాపించాయి.

మిడుతలదండు పయనించే దిశ నిర్ధరించిన, వాటి ప్రభావం గల ప్రాంతాలను గురించిన సమాచారం ప్రసారం చేయడానికి [illegible]లో వలెనే ఈ సంవత్సరం అలిండియా రేడియో [illegible] ప్రసారం జరుగుతుంది. [illegible]ను సంహరించడానికి క్రిమినాశనాలనీ ఇంకా విమానాలనే [illegible]నుకూడా [illegible]తలియ[illegible]

[illegible] శిక్షణ కేంద్రాలు వ్యాపారక విద్యాలయాలు కూడా ప్రభుత్వం [illegible]ట్టుగా దక్షిణ [illegible] కృషి [illegible]ప్పిన్సిపాల్ వారా [illegible]పబడ్డారు. [illegible]కాలం [illegible]

మోతీలాల్ జయంతి వ్యాసరచన పోటీ

తెలుగులో ఢిల్లీ వాస్తవ్యునికి ప్రథమ బహుమతి

హైదరాబాదు ఏప్రిల్ 28

మోతీలాల్ నెహ్రూ శతజయంత్యుత్సవ కమిటీవారు తెలుగు, హిందీ, ఉర్దూ, ఇంగ్లీషు భాషలలో నిర్వహించిన వ్యాస రచన పోటీ ఫలితాలు ప్రకటించారు

ఢిల్లీ వాస్తవ్యుడు శ్రీ వాణీకుమార్ వ్యాసం తెలుగులో ఉత్తమమైనదిగా న్యాయమూర్తులు నిర్ణయించారు. పండిత్ నరేంద్రజీ (హైదరాబాద్) హిందీ వ్యాసం, శ్రీ అఖిల్ పాన్సు ఉర్దూవ్యాసం, కుమారి షీలాబరీస్ ఇంగ్లీషు వ్యాసం ఉత్తమమైనవిగా నిర్ణయించారు.

ఈ నలుగురు రచయితలకు ఒక్కొక్కరికి 100 రూపాయల చొప్పున బహుమతు లిస్తారు.

ఏప్రిల్ 30 తేదీన ఎగ్జిబిషన్ మైదానంలో జరిగే బహిరంగ సభలో ఉర్దూ, హిందీ వ్యాసాల రచయితలు, మే ఒకటవ తేదీన సికింద్రాబాదులో జరిగే బహిరంగ సభలో తెలుగు ఇంగ్లీషు వ్యాసాల రచయితలకు బహుమతులు ఇస్తారు.

పురపాలక ప్రాంతాలలో వీధుల పేర్లు మార్చటం పైనిర్బంధం

:(o):

ప్రజాభిప్రాయ సేకరణార్థం గెజిట్‌లో నిబంధనల ప్రచురణ

హైదరాబాదు, ఏప్రిల్ 28

2/3 వంతుల సంఖ్యాబలం లేనిదే ఏ పురపాలక సంఘమూ తన ఆధీనంలో వున్న వీధుల పేర్లను మార్చరాదు. ఇందునిమిత్తం ప్రభుత్వం తయారుచేసిన ముసాయిదా నిబంధనలు ఆచరణలోకి వచ్చిన అనంతరమే పై నిర్బంధం వర్తిస్తుంది.

ప్రజాభిప్రాయం కోసం గెజిట్‌లో ప్రచురించిన నిబంధనల ప్రకారం ఆయా పట్టణాలకు గౌరవనీయమైన సేవచేసిన జాతీయ నాయకుల యొక్క కాని, పురప్రముఖులయొక్క కాని పేర్లను వీధులకు పెట్టవచ్చు. భారతదేశ పౌరుడుకాని ఏ వ్యక్తి పేరునూ వీధులకు పెట్టరాదు.

(శ్రీ) బూర్గుల కుమార్తె వివాహమహోత్సవం

హైదరాబాదు, ఏప్రిల్ 28

ఉత్తర ప్రదేశ్ గవర్నర్, శ్రీ బూర్గుల రామకృష్ణరావు గారి కుమార్తె చి॥ సౌ॥ కృష్ణమారిని ఆంధ్ర ప్రదేశ్ అంతరంగిక శాఖా మంత్రి శ్రీ మందుముల నర్సింగరావు గారి కుమారుడు చి॥ నరసింహారావుకు ఇచ్చి నేటి రాత్రి బర్కత్‌పూర్ ఆంధ్ర యువతీ మండలిలో వివాహం చేశారు ఈ వివాహమహోత్సవానికి రాష్ట్ర గవర్నర్ శ్రీ సచార్ ముఖ్యమంత్రి ఇతర మంత్రులు న్యాయమూర్తులు పారిశ్రామికులు, ఇతరులు పలువురు హాజరైనారు.

హిందీ విద్యార్థులకు ఉపకార వేతనాలు

ప్రభుత్వానికి విజ్ఞప్తి

రాజమండ్రి, ఏప్రిల్ 28

[illegible]ది ప్రచారక విద్యాలయ వార్షికోత్సవం గత ఆదివారం శాసన సభ్యుడు డాక్టర్ [illegible]శ్వర్రావు అధ్యక్షతను [illegible]

రాష్ట్రంలో జనాభా లెక్కల సేకరణ

సిబ్బంది ఖర్చు వివరాలు

హైదరాబాదు, ఏప్రిల్ 28

ఈమధ్యనే నిర్వహించబడిన జనాభా లెక్కల సేకరణ కార్యక్రమం సందర్భంగా, ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 48.166 నుండి గణకులూ, 9124 పర్యవేక్షకులూ. ఇతరసిబ్బందీ నియోగితులయ్యారు. వారికి శిక్షణ క్రింద, ఛార్జీల క్రింద మొత్తం రు. 9,09 956 మంజూరు చేయబడింది. ఆయా జిల్లాల కలెక్టరుల అధీనంలో ఆ మొత్తం పంచబడింది 1961 జనాభా లెక్కల సేకరణ కార్యక్రమంలో గణకులుగా పనిచేసిన ఉపాధ్యాయులకూ, ప్రభుత్వోద్యోగులకూ, ఇతర సిబ్బందీ ప్రతిఫలం ముట్టచెప్పాలని వారిని కోరడమయింది.

గణకులుగా పనిచేసిన వారందరికీ వచ్చే కొద్ది రోజులలో ప్రతిఫలం ముట్టజేస్తారు.

న్యాయవాదుల చట్టానికి లోక్‌సభ ఆమోదం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28

నేడు లోక్‌సభలో, కొద్దిపాటి సవరణలతో, న్యాయవాదుల చటం ఆమోదింపబడింది. ఈ సందర్భంలో న్యాయశాఖ మంత్రి శ్రీ ఎ. కె. సేన్ మాటాడుతూ సాంపు ద్యూటీ రాష్ట్రాలకు సంబంధించిన వ్యవహారం కనక అందు విషయమై తానేమీ చెయ్యలేనన్నారు. భారత - బ్రిటన్ దేశాల మధ్య న్యాయవాదులను పరస్పరం స్వీకరించే అవకాశం ఇప్పుడు కలుగుతోందన్నారు.

ఇజ్రేల్ జెట్ విమానాలచే ఈజిప్టు విమానం కూల్చివేత

:(o):

జేరూసలేం, ఏప్రిల్ 28

సోవియట్ రష్యాలో తయారైన ఒక ఈజిప్టు జెట్ విమానాన్ని ఇజ్రేల్ విమానాలు ఇవాళ కూల్చివేసినట్లు ఇజ్రేల్ సైన్యం విపరణకర్త ఇక్కడ ప్రకటించారు.

ఇజ్రేల్ గగనసీమను అతిక్రమించి రెండు విమానాల చొరబడడంతో యీ సంఘటన జరిగింది. [illegible]న్యసరిహద్దులో యీసంఘటన జరిగింది. ఫ్రాన్సులో నిర్మించిన జెట్ విమానాలు ఈజిప్టు [illegible] అడ్డగించాయి,

[illegible]టు విమానాన్ని కూల్చివేసిన పోదకుడు కేకలు [illegible]బాడు. అని అన్నాడు [illegible]తమ స్థావరా[illegible]

మురికిపేటల అభివృద్ధికి నగర మేయర్ కృషి

:(o):

ప్రతి నెలా ఒకవాడలో బస: పథకానికి మే 7వ తేదీన ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 28.

మల్లేపల్లిలోని అప్జల్‌సాగర్‌లో మేయర్ క్యాంపులు అని వ్యవహరింపబడుతున్న పథకానికి మే 7వ తేదీ ఉదయం తొమ్మిది గంటలకు ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య ప్రారంభోత్సవం చేస్తారు.

నగరంలోపున్న వెనుకబడిన ప్రాంతాలు, మురికిపేటలలో నెలనెలా ఒకటి ఎన్నుకొని అక్కడ మేయర్ బస చేస్తారు. మేయర్ కార్యాలయం అక్కడకు తరలిస్తారు. క్యాంపు ఉదయం 9 గంటలకు ప్రారంభమై రాత్రి 9గంటలకు సమాప్తమవుతుంది.

మురికిపేటలలో నివసిస్తున్న వారిలో పారిశుద్ధ్యజ్ఞానం కల్పించడమే ఈ పథకం లక్ష్యం అని నగరపాలక సంఘ ప్రతినిధి ఒకరు తెలియజేశారు, ఈ పథకం ప్రకారం ఆ ప్రాంతాలలోని పిల్లలకు పాలు పంచడం, ఆరోగ్యంమీద తీసిన చలనచిత్రాలను చూపెట్టడంజరుగుతుంది. పోటీలలో విజేతలకు బహుమతులు పంచిపెడతారు.

ఆయా ప్రాంతాల ప్రజల కష్టనిష్టురాలను విని వాటినక్కడకక్కడే తొలగించడానికి మేయర్ కృషి చేస్తారు. తాను అధికారంలో వుండగా అటువంటి 5 క్యాంపులను చేయాలని శ్రీ వేదప్రకాశ్ దుసాజ్ నిర్ణయించుకొన్నారు.

1 టవ పేజి తరువాయి

నగరపాలక సంఘంలో కాంగ్రెస్ పరాజయం

దుతూ పార్టీలో బాలికల కారణంగా ఈ పరిస్థితి ఏర్పడినదని అన్నారు నేటి సమావేశానికి హాజరైన కాంగ్రెస్ సభ్యులలో 22 మంది కార్యక్రమంలో పాల్గొనలేదు. సభ్యులు ఈ విధంగా లక్ష్యవైఖరిని వహించటం ఇది మొదటిసారి ఖాదని అయన అన్నారు.

మొత్తం 94 మంది సభ్యులలో 55 మంది సభలో ఉన్నారు. నడమ పథకాన్ని విరమించలని నలహా ఇస్తున్న ఆరోగ్య కమిటి తీర్మానాన్ని ఓటుకు పెట్టినప్పుడు 20 మంది కాంగ్రెస్ సభ్యులు, ముగ్గురు స్వతంత్రులు, ఒక సోషలిస్టు, ఒక జస్టిస్ ఇత్తెహాద్ సభ్యుడు తీర్మానాన్ని బలపరచారు. ఐదుగురు ఐక్య పౌర సంఘటన సభ్యులు, ఒక సోషలిస్టు నలుగురు జస్టిస్ సభ్యులు. పదిమంది ముస్లింములు, 9 మంది స్వతంత్రులు తీర్మానాన్ని వ్యతిరేకించారు.

అధ్యక్ష స్థానంలో ఉన్నమేయరు వేద ప్రకాశ్ దుసాజ్ తీర్మానం ఓడిపోయినదని ప్రకటించి నప్పుడు వ్యతిరేక సభ్యులు హర్షధ్వనులు చేశారు.

ఒరిస్సా ఎన్నికలలో 8 స్థానాలకు సోషలిస్టుల పోటీ

కటక్ ఏప్రిల్ 28

ఒరిస్సా శాసనసభ ఉప ఎన్నికలలో 8 స్థానాలకు పోటీ చేయాలని సోషలిస్టుపార్టీ (లోహియావర్గం) నిర్ణయించినది. ఒరిస్సా శాసనసభలో మొత్తం 140 స్థానాలు ఉన్నాయి.

నేడిక్కడ విడుదలచేసిన ఎన్నికల ప్రణాళికలో సోషలిస్టుపార్టీ ఎన్నికల అనంతరం తమ పక్షం తమ అభ్యర్థుల నియోజక వర్గాలకు ప్రత్యేక ప్రణాళికలను తయారు చేయగలదని ప్రకటించినది. ప్రస్తుత ప్రణాళికా రచనా పద్ధతిని సోషలిస్టుపార్టీ వ్యతిరేకిస్తున్నది,

సిబ్బంది లేక బస్సు సౌకర్యాలు రద్దు

విజయవాడ, ఏప్రిల్ 28

ఈ పట్టణం నుండి మచిలీపట్నం, గుంటూరు, నూజివీడు, ఏలూరువైపు ప్రయాణించే ప్రభుత్వ బస్సులు ప్రతి రోజూ తగినంత మంది డ్రైవర్లూ, కండక్టర్లూ లేరనే పంకతో రద్దు చేయబడినట్టు తెలుస్తున్నది. ప్రతి మార్గంలోనూ కనీసం 5, 6 బస్సులు రోజూ రద్దుచేయబడుతూనే వున్నవిట.

ఆదాయంపన్ను ఎగవేసే వారిపై చర్యలు

శిక్షానిబంధనలను కఠినం చేయాలని లోక్‌సభలో సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28

ఆదాయంపన్ను ఎగవేతదారపై కఠిన శిక్షలను విధించే నిమిత్తం ఆదాయం పన్ను చట్ట శిక్షా నిబంధనలను మిమిత తీవ్రంగా అమలు చేయాలని లోక్‌సభలో నేడు ఆదాయంపన్ను బిలుపై జరిగిన చర్యల సందర్భంలో పలువురు సభ్యులు కోరారు.

లోక్‌సభ ఆమోదించినట్టయితే ఈ బిల్లును సెలెక్టు కమిటీకి నివేదిస్తారు. వ్యక్తుల పన్నుల సంఘంచేసిన సిఫార్సులను పురస్కరించుకొని ఆదాయంపన్ను, సూపర్‌టాక్స్ చట్టాలను సవరించి పటిష్టం చేయాలని ఈ బిల్లు కోరుతోంది.

పన్నుఎగవేసేసందర్భాలను తగ్గించేందుకు తీసుకోదగిన చర్యలను గురించి సభ్యులు పేర్కొన్న సూచనలు చేశారు.

ఆదాయంపన్ను అపెలెట్ ట్రిబ్యునల్‌ను రద్దుచేయమని కొంతమంది కోరారు.

వైద్యుల పరీక్షలు

హైదరాబాద్, ఏప్రిల్ 28

ఆయుర్వేద, యూనానీ, ప్రకృతి చికిత్సల వైద్యులుగా తాత్కాలికంగా నమోదయిన వారికొరకు 1961 జూలై నెలలో పరీక్షలు జరుగుతాయి ఈ పరీక్ష దిగువ పేర్కొన్నవిధంగా అరు విషయాలలో జరుగుతాయి:

ఆయుర్వేదసిద్ధాంతం, స్వస్థ విజ్ఞానము, ప్రసూతి విజ్ఞానం, ప్రతిపత్తి విజ్ఞానం పరీక్షలు ఒక్కొక్కదానికి సమయం 1-30గంటలు, 50మార్కులు ద్రవ్యవిజ్ఞానం, నిదాన చికిత్సా విధానము పరీక్షలకు సమయం మూడేసి గంటలు, మార్కులు 100ఉంటాయి.

విశాఖపట్నం, విజయవాడ, నెల్లూరు, అనంతపురంలలో పరీక్షలు జరుగుతాయి. పరీక్ష రుసుంక్రింద అన్ని సబ్జెక్టులకైతే రూ. 12 లు. ఏదైనా ఒకసబ్జెక్టుకుకయితే రూ. 5 లు చొప్పున చెల్లించాలి. అయితే పూర్తి పరీక్షకు కాకున్నా మూడు లేక అంతకంటె ఎక్కువ సబ్జెక్టులకు కూర్చున్నప్పటికి రూ. 12 లు చెల్లించాల్సి వుంటుంది. విలంబన రుసుముతో జూన్ 15వ తేదీవరకు దరఖాస్తులు స్వీకరింపబడుతాయి.

ఈపరీక్ష చదువుకు దిగువ పుస్తకాలను ఆమోదించారు:

సారంగధర సంహిత, ద్రవ్యవిజ్ఞానము, స్వస్థవిజ్ఞానము, ప్రతిపత్తి విజ్ఞానము, ప్రసూతి విజ్ఞానము,

ఈ పుస్తకాలు హైదరాబాద్, మోతీగల్లీలోని ఆయుర్వేద, హోమియోపతి బోర్డుల రిజిస్ట్రారు కార్యాలయంలో లభిస్తాయి. అభ్యర్థులు, దరఖాస్తు ఫారములను పైన తెలిసిన కార్యాలయం నుంచి పొందవచ్చును. జైపు చేసిన ఫారములనుకూడా ఉపయోగించ వచ్చును.

అల్లావుద్దీన్ సాంకేతిక విద్యాలయానికి 10 లక్షలవిరాళం

హైదరాబాద్, ఏప్రిల్ 28

బొగ్గులకుంటలోని అల్లావుద్దీన్ సాంకేతిక విద్యాలయం అభివృద్ధికి నిజాం ధర్మకర్తృత్వ నిధివారు 10 లక్షల రూపాయల విరాళం ఇచ్చారు.

గోహత్యా నిరోధక సమ్మేళనం

హైదరాబాదు, ఏప్రిల్ 28

అఖిల భారత గోహత్యా నిరోధక సమితి కార్యదర్శి శ్రీ హరదేవ్ సహాయ్ ఏప్రిల్ 30 వ తేదీన ఇక్కడ జరుగనున్న రాష్ట్ర గోహత్యా నిరోధ సమ్మేళనంలో పాల్గొనడానికి వస్తున్నారు. పండిత బ్రిజ్ నారాయణ బ్రిజేష్ కూడా రానున్నారు ఏప్రిల్ 30 వ తేదీ సాయంత్రం 6 గం. లకు ప్రతాప్‌గిరి కోటిలో బహిరంగసభ జరుగుతుంది.

న్యాయమూర్తుల పదవీ విరమణ వయస్సు

కేంద్రప్రభుత్వం పరిశీలన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28

హైకోర్టు న్యాయమూర్తుల పదవీ విరమణ వయస్సు రాజ్యాంగ సవరణ రీత్యా 65 కు పెంచాలని ఇటీవల జరిగిన ప్రధానన్యాయమూర్తుల సభలో నిర్ణయించారు. ఒక్కొక్క రాష్ట్రంలోని ఉన్నతన్యాయమూర్తుల శాఖలో మూడింట ఒక వంతులో అఖిల భారత న్యాయమూర్తులశాఖ ఏర్పాటుచేసి, వ్యస్తుతానికి అఖిల భారత పోటీ ప్రాతిపదికపై నియామకాలు చేయాలని కూడా సమావేశం సూచించింది. ఆ సమావేశం కార్యకలాపాలు సంగ్రహ సమాప్తి ప్రభుత్వానికి లభించింది. దానితోపాటు లేఖ కూడా వున్నది దానినికూడా ప్రభుత్వం పరిశీలించగలదు కేంద్ర దేశీయ వ్యవహారాలమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ఇవాళ రాజ్యసభలో శ్రీ సవాయ్‌సింగ్ ప్రశ్నకు చెప్పిన సమాధానంలో ఈ విషయాలను వెల్లడించారు.

రాయబారుల బదిలీలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28

వియన్నాలో భారత రాయబారి శ్రీ అర్దర్‌లాల్‌ను పెంకింగ్‌లో భారత రాయబారిగా నియమిస్తారని తెలుస్తున్నది. శ్రీ లాల్ ఐక్యరాజ్య సమితిలో భారత దేశపు శాశ్వత ప్రతినిధిగా పనిచేసిన రాజకీయవేత్త

ప్రస్తుతం వైనాల్ భారత రాయబారిగా నున్న శ్రీ పార్థసారథి ప్రమోషన్‌మీద ఐక్యరాజ్యసమితిలో భారత దేశపు శాశ్వత ప్రతినిధిగా నియమిస్తారట.

ఈ ముఖ్యమైన మార్పులు ఇంకా ప్రభుత్వ ఆలోచనలోనే వున్నట్లు తెలుస్తుంది. ఈ మార్పులు జరిగే పక్షముకు శ్రీ లాల్ సానేఅస్త్రియాలో కొత్తరాయబారిని నియమించవలసి వుంటుంది. విలంబనరుసుము లేకుండా 1961 మే 31వ తేదీ వరకూ, 1 బ్రిటన్, అమెరికాలోని భారత రాయబారులు కొద్దికాలంలోనే రిటైర్ కావలసి వున్నది. అందుచేత ఆ రెండు దేశాల్లో గూడా నూతన రాయబారుల నియామకం జరగవలసి వుంటుంది.

విద్యుత్పరికరాల కర్మాగారం రక్షణ సిబ్బంది సమ్మె విరమణ

భోపాల్, ఏప్రిల్ 28

నేడు అకస్మాత్తుగా ప్రారంభమైన భారీ విద్యుత్పరికరాల కర్మాగారంలోని రక్షణ సిబ్బంది సమ్మె నేడు సమాప్తమైంది.

జిల్లాపోలీసు అధికారి, కర్మాగార నిర్వహణాధికారి అంతరంగిక కార్యదర్శి జోక్యం కల్గించుకున్న పలితంగా సమ్మె సమాప్తమై పలువురు యీపేళ పనిలో ప్రవేశించారు.

అమెరికాతో సంప్రదింపులకు క్యూబా సంసిద్ధత

కీవెస్ట్ ఫ్లారిడా ఏప్రిల్ 28

ఉభయదేశాలకు సంబంధం కల సమస్యలపై అమెరికాలో చర్చలకు క్యూబా సిద్ధమేనని క్యూబా అధ్యక్షుడు ల్యోస్ ప్రాడ్డోడార్టికోస్ అన్నట్టు క్యూబా రేడియో ప్రకటించింది.

గవర్నర్ తిరిగిరాక

హైదరాబాద్, ఏప్రిల్ 28

అంతరంగికసిబ్బంది వెంటారాగా గవర్నర్ శ్రీ బిమసేన్ సచార్ సతీ సమేతంగా వాల్తేరునుంచి నేడు నగరానికి తిరిగివచ్చారు.

సాయంకాలం వారు ఉత్తరప్రదేశ్ గవర్నర్ శ్రీ బూర్గుల రామకృష్ణారావు కుమార్తె వివాహంలో పాల్గొన్నారు.

కెన్నెడి ప్రత్యేక ప్రతినిధి

భారతదేశంలో పర్యటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27

ప్రెసిడెంటు- కెన్నెడీ ప్రత్యేక అసిస్టెంటు శ్రీ హారిస్ ఉఫ్పార్డ్, శాంతిదళం డైరెక్టరు శ్రీ ఓవర్, భారత ప్రభుత్వ అతిథులుగా 1961 ఏప్రిల్ 30నుంచిమే 4 వరకూ భారతదేశంలో పర్యటిస్తారు. ఏప్రిల్ 30 వ తేదీ ఉదయం పాలం విమానాశ్రయంలో దిగుతారు. మే 4 వ తేదీన వారు సరిగా ఎప్పుడు బయలుదేరి వెళ్లేది ఇంకా తెలియదు.

జపాన్ చక్రవర్తికి రాష్ట్రపతి సందేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28

జపాన్ చక్రవర్తికి ఆయన జన్మదినోత్సవ సందర్భంగా రాష్ట్రపతి ఒక అభినందన సందేశం పంపారు.

జపాన్ దేశపు యువరాజు, యువరాణి ఇటీవల భారతదేశం సందర్శించి పోవడం మూలంగా మరింత దృఢపడిన మన ఉభయ దేశాల ప్రజల స్నేహసంబంధాలు రాబోయే సంవత్సరాలలో మరింత అభివృద్ధి కాగలవని గాఢంగా ఆశిస్తున్నట్టు ఆ సందేశంలో రాష్ట్రపతి తెలిపారు

పురపాలక సంఘ ఎన్నికలు

వరంగల్ పట్టణంలో కాంగ్రెస్‌కు మెజారిటీ

:(o):

జనగామలో కమ్యూనిస్టుల ఘోరపరాజయం

వరంగల్లు, ఏప్రిల్ 28

వరంగల్లు పురపాలక సంఘానికి జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్‌కు అధిక సంఖ్యాకస్థానాలు లభించాయి. 14 స్థానాలు మంత్రి వర్గీయులకు, 15 స్థానాలుయూనిటి ప్రంటుకు' 2స్థానాలుస్వతంత్రులకు 2,ప్రజాసోషలిస్టులకుభించాయి.

ఎన్నికల అధికారి శ్రీ పి. సీతాపతి నిన్న యీ ఫలితాలు ప్రకటించారు.

శ్రీ యం. యస్ రాజలింగంను మార్కెట్ కమిటి అధ్యక్షుడు శ్రీ ఆర్ మృత్యుంజయలింగం ఓడించారు.

శ్రీ యుతులు కె. రాజన్‌బాబు. యస్ దుర్గాదాస్, టి యస్ మన్ మోహన్‌సింగు, ఎ. సత్యనారాయణ పి. ఉమారెడ్డి, పి. కార్నెల్ విజయం పొందారు. పిరంతా పూర్వంలో కూడా పురపాలక సంఘ సభ్యులే

శ్రీయుతులు అబ్బుల్లా బంధేలి. యం. రామానుజాచారి, కె. కాశీనాథం, జి. రాజలింగం, టి. యాదగిరి, టి. వెంకటేశ్వర్రావు, యం. వీరాస్వామి యీ ఎన్నికల్లో ఓడిపోయినారు.

శ్రీ ఇ. వెంకటేశ్వర్రావు, శ్రీ జి. రాజలింగంలు ధరావతు కోల్పోయారు.

డాక్టర్ టి. టి. సూర్యనారాయణ మూర్తి, శ్రీయుతులు కె. సుదర్శన్ యం. యల్. ఎ., కె. విఠల్‌రావు సింగారం డి. దామోదర్‌రావు, యస్ యస్. గండయ్య, వి. కోటేశ్వరరావు పి. మోహనరావు, జి. సత్యనారాయణరావులు విజయం పోందారు. మిగిలిన 18 స్థానాల ఫలితాలు ఇవాళ తెలుస్తాయి.

జనగామ పురపాలక సంఘ ఎన్నికలో కమ్యూనిస్టుపార్టీగా నిలబెట్టిన అభ్యర్థులు 16 గురు ఓడిపోయినట్లు తెలుస్తున్నది. ఇందులో కాంగ్రెస్ నిలబెట్టిన 14 గురు, బలపరచిన ఇదరూ నెగ్గారు, 10 సంవత్సరాలు శాసన సభ్యుడుగా నున్న ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ధర్మభిక్షంకూడా ఈ ఎన్నికల్లో ఓడిపోవడం గమనార్హం.

పొగాకు కంపెనీసిబ్బంది సమ్మె విరమణ

హైదరాబాద్, ఏప్రిల్ 28

ఎనిమిదిరోజులుగా సమ్మెచేస్తున్న గుంటూరు పి. అండ్ ఆర్. పొగాకు కంపెనీ సిబ్బంది తమ సమ్మెను నిన్నవిరమించినట్టు నేడిక్కడ తెలిసినది. రాజీచర్చలు జరుగుతున్నాయట.

పార్లమెంటుచే బడ్జెట్ పరిశీలన సమాప్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28

ఆరిక బిల్లు పరిశీలనను రాజ్యసభ నేడు పూర్తిచేసింది. సిఫార్సులేమీ చేయలేదు. దీనితో నూతన సంవత్సర బడ్జెట్ పరిశీలనను పార్లమెంటు ముగించినట్టే.

సెంట్రల్ రైల్వే

ఉద్యోగ ప్రకటన

మంత్రసానుల ఉద్యోగాలకు దిగువ పేర్కొన్న యోగ్యతలు గల అభ్యర్థినుల నుంచి దరఖాస్తులు కోరబడుచున్నవి.

వేతనం-స్కేలు:రు. 110-3-131-4-135-4-155 (అజ్) భోజనం, దుస్తులు. వాటిని ఉతకడానికి భత్యాలు అమలులో నున్న ప్రకారర ఇవ్వబడుతాయి. యోగ్యతలు: బాంబే కౌన్సిల్ ఆఫ్ నర్సెస్ అండ్ మిడ్‌వైఫ్స్‌చేమిడ్‌వైఫరీలో ఇవ్వబడిన డిప్లొమా లేక దానితో సమానమైనది. రిజిష్టరు కాబడి ఉండాలి. హిందీ లేక మరాఠీ భాషా పరిజ్ఞానం అత్యవసరం. వయస్సు: 1961 మే 30 వ తేదీనాటికి 20-30 సంవత్సరాల మధ్యన ఉండాలి, పాకిస్తాన్ నుంచి వచ్చే పునరావాసుల విషయంలో వయస్సు 40 సంవత్సరాలు ఉండవచ్చును. (1) షెడ్యూల్డ్ కాస్ట్స్ ట్రైబ్స్, (2) యుద్ధ సమయంలో యుద్ధంలో పనిచేసిన వారి విషయంలోను వయః పరిమితి నిబంధన 5 సంవత్సరాల మేరకు విడదీయబడుతుంది.

వయస్సు, యోగ్యతలు, అనుభవం, తెలుసునున్న భాషలు, వివాహితులా కారా, మొదలైన విషయాల వివరాలన్నీ తెలుపుతు దరఖాస్తులను 1961 యే 30 వ తేదీలోగా అసిస్టెంట్ పెర్సనల్ ఆఫీసర్, (మెడికల్) జనరల్ మేనేజర్స్ ఆఫీస్, సెంట్రల్ రైల్వే, బొంబాయి-వి. టి. చిరునామాకు పంపాలి.

ఎన్నికైన అభ్యర్థినులు సెంట్రల్ రైల్వేలో ఏప్రాంతాన్నైనా పనిచేయడానికి సంసిద్ధులై ఉండాలి.

టెండరు నోటీసు

రామగుండం సమీపంలో జనగామ గనులనుంచి రామగుండం పవర్ హౌస్‌కు బొగ్గును రవాణా చేయడానికి సాలీనా రన్నింగ్‌రేటు కంట్రాక్టుకు సీలువేసిన టెండర్లు తీసుకోబడును. టెండర్లు పంపే కవరుపై రామగుండం థెర్మల్ పవర్ హౌస్‌కు బొగ్గును రవాణా చేయడానికి టెండర్లు అని వ్రాయాలి. ఇతర వివరాలను, నిర్ణీత టెండరు ఫారములు (టెండరు నెం. 13 రామగుండం) 15-5-1961 తేదీవరకు ఒక రూపాయి చెల్లింపుపై దిగువ సంతకం చేసిన వారినుంచి పొందవచ్చును.

టెండర్లను నిర్ణీత ఫారములపై నింపి దిగువ సంతకం చేసినవారికి 1961 మే 18వ తేదీన మధ్యాహ్నం 3గంటల లోపున అందునట్లు పంపాలి.

గడువుతేదీ తర్వాత వచ్చే టెండర్లు తీసుకోబడవు. ఏ కారణం తెలుపకుండానే టెండర్లను త్రోసివుచ్చడానికి దిగువ సంతకం చేసినవారికి సర్వాధికారాలున్నవి. వారి నిర్ణయమే తుదినిర్ణయం కాగలదు.

(సం) సూపరింటెండింగ్ ఇంజనీర్

జనరేషన్

ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటి డిపార్ట్‌మెంట్

హైదరాబాద్

టెండరు నోటీసు

వరంగల్లు మంచి నీటి సరఫరా పథకం క్రింద ధర్మసాగర్ చెరువు నుంచి వడ్డేపల్లి పిల్టర్సుకు 24" వ్యాసముగల ఆర్. సి. సి. వాటర్ గ్రావిటి మెయిన్ పైపులు వేయటం, జాయినింగ్ టెస్టింగ్ చేయటానికి ఏకాండంగా సీలువేసిన టెండర్లు కోరబడుతున్నాయి. టెండరు మే 27 తేది సాయంత్రం 2 గంటల వరకు అర్బన్ వాటర్ సప్లయి అండ్ డ్రెయినేజి డివిజన్ ఎగ్జిక్యూటివ్ యింజనీరు తీసుకుంటారు. టెండర్లు అదే రోజు సాయంత్రం గం॥ 4 లకు తెరుస్తారు.

టెండరు వివరాలు, షెడ్యూల్సు, యితర పై ఎక్జిక్యూటివ్ యింజనీరు వద్దనుంచి, పొందవచ్చు సహా రు. 19-88 లును ఎక్జిక్యూటివ్ యింజనీర్ డ్రెయినేజి సప్లయి డివిజన్, వరంగల్లు వారి జమలు క్రింద పై ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ ట్రెజరీ రశీదు జత పరచాలి. నగదు రూ పరిస్థితులలోనూ పై మొత్తం వాపసు రూ పైన పేర్కొన్న విధంగా తీసుకోవలెను. టెండరు ఫారాలకు దరఖాస్తు తేది నిర్ణయమైంది. టెండరు ఫారాలు సాధారణంగా స్వీకరింప బడవు టెండరుతో పాటు చెల్లింపు మాత్రమే.

లావోస్‌లో యుద్ధ విరమణ ఒప్పందం అమలు సమస్య

:(o):

పర్యవేక్షక సంఘం అధ్యక్షుడు శ్రీ సేన్ వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28

భారత ప్రతినిధివర్గ నాయకుడు లావోస్ అంతర్జాతీయ పర్యవేక్షక సంఘం అధ్యక్షుడు అయిన శ్రీ యస్. సేన్ న్యూఢిల్లీ సమావేశ, పత్రికా ప్రాథమిక కార్యక్రమం మే 1వ తేదీకి పూర్తి అవుతుందని వెల్లడించారు. శ్రీ సేన్ పర్యవేక్షణ సంఘంలోని కెనడా పోలాండు ప్రతినిధులతో అవ్యక్తే సంప్రతింపులు జరిపారు. కమీషన్‌కు లావోస్‌లోని కక్షదారులకు ఇవ్వవలసిన ఆదేశాల స్వభావాన్ని సూచిస్తూ పర్యవేక్షక సంఘం సహ అధ్యక్షులైన బ్రిటన్, రష్యా ప్రతినిధులకు నివేదికను సమర్పింపవలసి వున్నదని శ్రీ సేన్ నేడు పత్రికావిలేకరులకు తెలియజేశారు.

మే 12 వ తేదీన జెనీవాలో 14 రాజ్యాల సమావేశం ప్రారంభం కావలసివుందని, లావోస్‌లోయుద్ధ విరమణలో ఆలస్యం జరిగితే జెనీవాసమావేశం ప్రారంభం కూడా ఆలస్యం కావచ్చునని శ్రీ సేన్ సూచించారు. యుద్ధ విరమణ ఒప్పందం ఎంత వరకు అమలు జరిగిందో చూడవలసిన బాధ్యత పర్యవేక్షక సంఘానిదే అన్నారు. సహ అధ్యక్షులు పర్యవేక్షక సంఘం సూచనను అంగీకరించి, సంఘం లావోస్ వెళ్లవచ్చునని అంటే పర్యవేక్షక సంఘం కొన్ని పరిస్థితుల్లో లావోస్ వెళ్లవచ్చునన్నారు. బ్రిటన్ రష్యాలు చెప్పనిది పర్యవేక్షక సంఘం ఏమీ చేయలేదని అన్నారు.

ప్రస్తుతం లావోస్‌లో పరిగణింపతగ్గ యుద్ధ విరమణ వేదని శ్రీ సేన్ చెప్పారు. "యుద్ధాన్ని విరమించాలని బ్రిటన్, రష్యాలు చేసిన సంయుక్త విజ్ఞప్తిని లావోస్‌లోని రెండు పక్షాలవారు అంగీకరించారు. సమావేశానికి రెండు పక్షాల వారు ఒకర్నొకరు ఆహ్వానించారు. యుద్ధ విరమణలో ప్రధాన విషయం ఏమంటే అది విరమణవాస్తవంగా వుండాలి. ప్రమాదజనాత్మకరీగా వుండాలి. ఒక పార్టీ సమస్య పరిష్కారమైతే మిగతా విషయాలన్నీ క్రమంగా అమలు జరుగుతవి. యుద్ధ విమరణ ఒప్పందం అమలు జరుగుతంలో కాలహరణంవుంటే పర్యవేక్షక సంఘం లావోస్ వెళ్ళి ఒప్పందం అమలుకు అనుకూల పరిస్థితులను కల్పించడం గురించి కమీషన్ ఆలోచిస్తుంది" అని శ్రీ సేన్ విలేకరుల ప్రశ్నకు సమాధానం చెప్పారు. ఇరు పక్షాలూ యుద్ధ విమరణ ఒప్పందాన్ని గౌరవిస్తవని అనుకోవాలని యుద్ధ విరమణలో కాలహరణం జరిగితే ప్రమాదకరమైన కొత్త పరిస్థితి ఏర్పడుతుందని శ్రీ సేన్ హెచ్చరించారు.

దేశ బాహ్యస్వతంత్రత ప్రధానంలో వుంటున్న లావోస్ ప్రధానమంత్రి సౌవన్నపూమా, పాత్రెట్ లావో కమ్యూనిస్టు విభాత నాయకుడు సౌపన్నువాంగ్ హనాప నుంచి ఈ రోజు ఇంటికి వెళ్ళారని మాస్కో రేడియో ప్రకటించింది. చైనాలో శ్రీ మావోత్సే టుంగ్‌ను ప్రధానమంత్రి చౌఎన్ లైను కలుసుకుని ఈ నాయకులు బుధవారం హనాయ్ వచ్చారు.

చైనా వైఖరి వల్ల కొత్త పేచీ

వాషింగ్టన్, ఏప్రిల్ 28

లావోస్‌లో యుద్ధ విరమణను అమలు చేయడంలో రష్యా జాప్యం చేయడంపట్ల బ్రిటన్, అమెరికాలు ఆందోళన చెందుతున్నాయి. బ్రిటన్, అమెరికాలు తమ ఆందోళనను వ్యక్తం చేసిన తర్వాత కూడా రష్యా యుద్ధ విరమణను అమలు చేయకపోతే తీసుకోవలసిన చర్యలపై ఆగ్నేయాసియా దేశాలు చర్చిస్తాయని ఇక్కడి దౌత్య వర్గాలలో అన్నారు.

"బ్రిటన్-రష్యాలు కలిసి లావోస్‌లో యుద్ధ విరమణ జరగాలని విజ్ఞప్తి చేసినా, వియెట్‌లావో తిరుగుబాటు యోధులు ఈ విజ్ఞప్తిని గౌరవించడానికి సిద్ధంగా లేకపోతే అమెరికా అందోళనలకు కలిసి రావడం."

అంగీకరించాము" అని ఆయన అన్నారు.

ముందు చర్యలగురించి పశ్చిమ రాజ్యాల సంప్రదింపులు

కమ్యూనిస్టు తిరుగుబాటు దారులు యుద్ధ విమరణకు అంగీకరించకపోతే, స్వతంత్ర తటస్థ లావోస్‌ను ఏర్పాటు చేయాలనే వారు ఏం చేయడమా అని చర్చించేందుకు అమెరికా పశ్చిమ రాజ్యాలతో సంప్రతిస్తున్నది. ఈ పరిస్థితిపై నిన్న అధ్యక్షుడు కెన్నెడి, చెస్టర్ బౌల్స్‌తో సంప్రతించారు.

లావోస్ స్వాతంత్ర్యంలో సీటో రాజ్యాలకు ఆసక్తి ఉన్నదా అని విలేకరులడిగి ప్రశ్నకు సమాధానంగా శ్రీ వైట్ అన్నారు.

14 దేశాల సమావేశానికి అమెరికా హాజరుకావడే భావం, అమెరికా ప్రకటనలో ఉన్నట్లు కొందరు విలేకరులు అన్నారు. ఈ ప్రశ్నకు సరియైన సమాధానం ఏమీ లింకన్ వైట్ చెప్పలేదు.

అమెరికా పశ్చిమ రాజ్యాలతో జరుపుతున్న సంప్రతింపులు కొత్తవి కాదన్నారు శ్రీ వైట్. అయితే, కొత్త పరిస్థితిని ఆధారం చేసుకొని యీ సంప్రతింపులు జరుగుతున్నాయని ఆయన అంగీకరించారు.

లావోస్‌లో కమ్యూనిస్టులు తమ దాడులను తీవ్రతరం చేసిన తరువాతనే, బ్రిటన్, ఫ్రాన్సు, అమెరికాలు, యుద్ధ విమరణను అమలు చేయటంలో రష్యా చేస్తున్న జాప్యానికి అందోళన తెలియజేశాయి.

బ్రిటన్ ఉపవిదేశాంగ మంత్రి శ్రీ ఎడ్వర్డ్ హీత్ సోవియట్ రాయబారి శ్రీ ఎ. ఎ. సోల్డాటోవ్‌ను పిలిపించి బ్రిటన్ అందోళనను తెలియచేశారు.

అమెరికాలోని సోవియట్ రాయబారి శ్రీ మైకేల్ మెనికోవ్‌ను అర్ధరాత్రి వేళ పిలిపించి అమెరికా ప్రభుత్వ అందోళనను తెలియచేశారని లింకన్ వైట్ అన్నారు.

సోవియట్ దౌత్య ప్రతినిధితో చెస్టర్ బౌల్స్ చర్చించారని కూడా ఆయన అన్నారు.

గ్రామ ప్రాంతాల్లో చేతినిండా పని

ప్రభుత్వ పైలట్ ప్రాజెక్టు

హైదరాబాద్, ఏప్రిల్ 28

గ్రామ ప్రాంతాల్లో పూర్తిగా పనిలేనివారికి, అసలుపనిలేనివారికి పని కల్పించేందుకు పైలట్ ప్రాజెక్టులు ప్రారంభానికి కేంద్ర ప్రభుత్వం అరులక్షల రూపాయలు మంజూరు చేసింది. మూడు ప్రాజెక్టుల క్రింద రెండు సంవత్సరాలకు ఈ డబ్బు వినియోగం అవుతుంది. దేశంమొత్తం మీద భారత ప్రభుత్వం 25 ప్రాజెక్టులను ప్రారంభించే వీటిలో 3 ప్రాజెక్టులు ఆంధ్ర ప్రాంతంలో వున్నవి. కృష్ణాజిల్లా గన్నవరం బ్లాకులోనూ, హైదరాబాద్ జిల్లా ఇబ్రహీం పట్నం బ్లాకులోనూ వీటిని ప్రారంభిస్తారు. 1960-61 సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వం వీటికి 75,000 రూపాయలు మంజూరు చేసింది ఈ ఖర్చు అంతా కేంద్రప్రభుత్వమే భరిస్తుంది.

గ్రామోద్యోగుల సమ్మె

28 మంది బర్తరఫ్

కర్నూలు, ఏప్రిల్ 28

ఆదోని, ఆలూరు, పత్తికొండ తాలూకాలలో 629 మంది గ్రామోద్యోగులు సమ్మె నోటీసిచ్చారు. అయితే 429 మంది తమ పనులు నిర్వర్తిస్తూనే ఉన్నారు. 31 మంది పళ్ళాత్తాపం వెలిబుచ్చి క్షమాపణ కోరారు. 28 మందిని బర్తరఫ్ చేశారు.

కర్నూలు డివిజన్‌లోని కర్నూలు, డోన్, నంది కొట్కూరు తాలూకాలలో 232 మంది గ్రామోద్యోగులు సమ్మె నోటీసు ఇచ్చారు. 7 గురు క్షమాపణ కోరారు. అనేకమందిపై అర్. డి. ఒ. క్రమశిక్షణ చర్యలు తీసుకొంటున్నారు. (స్వ. వి)

రంగూన్‌లో రాజకీయ నాయకుల అరెస్టు

రంగూన్, ఏప్రిల్ 28

బారన్, కమ్యూనిస్టు విప్లవకారులతో సంబంధాలు న్నాయని తెలుపడం కారణంగా బర్మాలోని ప్రముఖ రాజకీయ నాయకులిద్దరిని నేడు అరెస్టు చేశారని రాయిటర్ వార్త

Published by K. R. Pattabhi-Rama Rao at the "Deccan Chronicle Press 36, Sarojini Road, Secunderabad. Published by K. R. Nanduri, L.M.E.E. for the Proprietors Editor: P. Nageswara Rao.

బర్మా ప్రధాని ధ్యాన ముద్ర

రంగూన్, ఏప్రిల్ 28

బర్మా ప్రధాని శ్రీ యు ను మింగియాన్‌లోని పోపా శిఖరంపై 45 రోజులపాటు ధ్యాన సమాధిలో ఉండడానికి నిశ్చయించుకున్నారు. ఏటువంటి క్లిష్ట పరిస్థితులు ప్రభుత్వానికి ఏర్పడినా తన దీక్షను భంగం కలిగించ రాదని ఆయన తీవ్రంగా చెప్పినట్టు తెలుస్తోంది.

మహబూబాబాద్‌లో నీటి ఎద్దడి

మహబూబాబాద్, ఏప్రిల్ 28

నిరుటి సంవత్సరం సకాలంలో వర్షాలు లేనందున, యీ ఏడు ఎండలు తీవ్రంగా ఉండటంవల్ల ఇక్కడ మంచినీటి కరువు ఏర్పడింది మంచి నీటి బావులన్నీ శుభ్రంగా ఎండిపోయినవి.

పశువులకు గ్రాసంలేదు.

సరిహద్దు గ్రామాలలోకి పాకిస్తానీల దొంగప్రవేశం

జనాభా రెక్కల సేకరణ సమయంలో

షిలాంగ్, ఏప్రిల్ 28

అస్సాంలోని తూర్పు పాకిస్తాన్ సరిహద్దులనుండి జనాభా సేకరణ సమయంలో సుమారు 40 వేలమంది గోల్పరా, రంగపూర్ ప్రాంతాలలోకి పాకిస్తానీయులు దిగారని ప్రకటించిన పత్రికా వార్తలలో అతిశయోక్తి చాలా ఉన్నదని అస్సాం ప్రభుత్వం ప్రకటించింది. రెండు లక్షల మందివరకా దిగారని పత్రికలలో వచ్చిన వార్త నిరాధారమని జనాభా సేకరణ అధికారి ప్రకటిస్తున్నారు.

దక్షిణాదిన కొత్త రైలుమార్గాల నిర్మాణం

:(o):

లోక్‌సభలో శ్రీ నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ ఏప్రిల్ 28

తృతీయ పంచవర్షీయ కాలంలో కొత్త రైలు మార్గాల నిర్మాణానికి దక్షిణ రైల్వేలకు కొంతడబ్బు కేటాయించవచ్చునని ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ నేడు లోక్ సభలో శ్రీ టి బి విఠల్‌రావు ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఈ మొత్తం ఎంతో చెప్పజాలమని, తృతీయ పంచవర్షీయ ప్రణాళికలో ప్రారంభమయ్యే మార్గాలను అయిదు సంవత్సరాల్లోనే పూర్తి చేయడానికి ప్రయత్నించ గలమని సాధ్యంగాకపోతే నాల్గవ ప్రణాళికలో పూర్తిచేయగలమని అన్నారు. కొత్త రైలుమార్గాలువేయడానికి కేటాయింపులేరు. వీ కొటు హెచ్చింపు చేయాలని ప్రధాన మంత్రి రైల్వే మంత్రిత్వశాఖకు, ప్రణాళికా సంఘానికి వ్రాశారు అని శ్రీ విఠల్ రావు ప్రశ్నించారు.

దక్షిణాదిన కొత్త రైలు మార్గాలు వేయాలనే ప్రభుత్వ ఆలోచన కార్యరూపం దాల్చడానికి ఇతర అవరోధాలు, రైల్వే బడ్జెట్‌లో ఇతర కేటాయింపులు అవరోధాలవుతున్నవని శ్రీ నెహ్రూ అన్నారు. రైల్వేలకు సంబంధించిన ప్రతిపాదనలు ఇంకా సిరం కాలేదని, రు 7500కోట రూపాయలు ఖర్చుతో రైల్వేల అభివృద్ధి పథకం ఒకటి ఆలోచనలో వున్నదని శ్రీ నెహ్రూ అన్నారు పరిస్థితులు పూర్తిగా వ్యతిరేకమైతేతప్ప తృతీయ ప్రణాళిక కాలంలో కొత్తరైలు మార్గాలను వేయడమే ప్రభుత్వ నిర్ణయం అని శ్రీ సి. ఆర్. నరసింహన్ ప్రశ్నకు శ్రీ నెహ్రూ సమాధానం చెప్పారు.

బొగ్గుపై ఎక్సయిజ్ సుంకం నాలుగు రెట్లు హెచ్చింపు

:(o):

గనుల అభివృద్ధికి నిధి వినియోగం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28

గనులలో ఉత్పత్తి అయ్యే బొగ్గుపై విధించే ఎక్సయిజుసుంకాన్ని టన్నుకు రూపాయినుంచి, నాలుగు రూపాయలకు పెంచేటట్లుగా నేడు ప్రభుత్వం లోక్‌సభలో ప్రవేశపెట్టింది.

వచ్చేనెలనుంచి దక్షిణాది కోస్తా రాష్ట్రాలకు సముద్రమార్గాన రవాణా అయ్యే బొగ్గుమీద కొంత సుంకం రిబేటుగూడా ప్రభుత్వం యివ్వదలచింది.

రూరియా, రాక్‌ఫాస్ బొగ్గుగనులలో లక్షలాది టన్నుల యినుకను ఏరియల్ రోప్ వే మీదుగా తీరవేయటానికి ఏర్పాట్లు చేసేందుకు, యీ సుంకం పెంపువల్ల లభించే అదనపు రాబడి బాలామట్టుకు ప్రభుత్వం వినియోగపరచదలచింది.

ఆత్మకూరు పంచాయితీ సమితి

శ్రీ ఎ. చెంచురెడ్డి అధ్యక్షుడుగా ఎన్నిక

కర్నూలు ఏప్రిల్ 28

ఆత్మకూరు పంచాయితీ సమితి అధ్యక్షుడుగా కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఎ చెంచు రెడ్డి ఎన్నికైనారు. శ్రీ చెంచు రెడ్డికి 21 వోట్లు, ఆనన పంపత్తు సభ్యుడు శ్రీ వెంగళ రెడ్డికి 16 వోట్లు వచ్చాయి మార్కాపూరు డివిజనల్ అధికారి శ్రీ యం చంద్రశేఖర్రావు యీ ఎన్నిక జరిపారు.

నికింద్రాబాద్ స్టేషన్‌లో బస్సు ప్రయాణీకులకు షెడ్డు నిర్మాణం

హైదరాబాద్, ఏప్రిల్ 28

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఆవరణలో బస్సు ప్రయాణీకుల కోసం షెడ్డులు నిర్మించటానికి సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ అంగీకరించారు పార్లమెంటు సభ్యుడుశ్రీటి బి విఠలరావు రైల్వే మంత్రిని కలుసుకొని ఈ విషయాన్ని ఆయన దృష్టికి తెచ్చారు. సుదీర్ఘ ఉత్తర ప్రత్యుత్తరాల అనంతరం అందుకు ఇప్పుడు అనుమతి లభించినది. లోగడ ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పలుసార్లు చేసుకొన్న విజ్ఞప్తులను త్రోసిపుచ్చారు.

వెనుకబడిన జాతులకు ఉపకారవేతనాలు

ఖమ్మం, ఏప్రిల్ 28

ఖమ్మంజిల్లా పరిషత్ సాయి సంఘ సమావేశం సాంఘికసంక్షేమ ప్రణాళిక క్రింద వెనుకబడిన జాతుల వారికి ఉపకార వేతనాలకు గాను రు 80 వేలు మంజూరు చేసింది జిల్లాలోని 11 బ్లాకుల్లో హరిజన గృహవసతి పాఠశాలలకు లక్షరూపాయలు కేటాయించింది.

ప్రయివేట్ రంగంలో నూనె పరిశ్రమ అభివృద్ధికి అవరోధం

రాజ్యసభలో శ్రీ మాలవ్యా వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28

ప్రయివేటు రంగంలో నూనె శుద్ధి కర్మాగారాలు విస్తృతీకరణను అరికట్టటంలో సిద్ధాంత సంబంధమైన పట్టింపుగాక ఆర్థిక అవసరాలే ప్రధానకారణంగా పని చేశాయని లోకసభలో యీవేళ గనులు నవాజ ఇంధనాల శాఖామంత్రి శ్రీ కె డి మాలవ్యా యీవేళ రాజ్యసభలో స్పష్టపరిచారు.

ఈ విషయమై దేశంలోను, విదేశాలలోను, ఆసమీప, భారత ప్రభుత్వ విధానాలమీద జరుగుతున్న దుష్ప్రచారాన్ని వారు నిరసించారు. కొత్తనూనె గనులను ప్రభుత్వ రంగంలోని నెలకొల్పటం భారతపారిశ్రామిక విధానానికి అనుగుణ్యంగానే ఉన్నదన్నారు.

ప్రయివేటు రంగంలో నడిచేస్తున్న నూనె కంపెనీలు 'కూడ్‌అయిల్'ను భారత ప్రభుత్వ నూనె గనులలోనే జరిపి చేయాలనే నిర్బంధంలేదు. వారికి ఎక్కడ వసతిగా లభిస్తే అక్కడే జరిపుచేసుకోవచ్చు. భారత ప్రభుత్వం చూపేదలా ప్రజలకు శుద్ధిచేసిన నూనెను చవుకగా లభింపచేయటం: యీవ్యాపారంలో పనిచేస్తే లాభం ప్రజాశ్యుదియానికి వినియోగం కావాలనే, అందువల్ల ప్రయివేటు కంపెనీలు 'కూడ్‌అయిల్'ను ఎక్కడనుంచి తెచ్చుకున్నా ప్రభుత్వం అభ్యంతర పరచదనీ, కావలసిందల్లా చవుకగా ప్రజలకు నూనె సప్లయి కావాలనే నన్నారు

ప్రయివేటు రంగంలో నడుస్తున్న నూనె కంపెనీలు గూడా గతంలో బాగా అభివృద్ధి చెందాయన్నారు. స్టాన్‌వాక్ కంపెనీ సాలీనా 9 లక్షల 20 వేల టన్నుల నూనె శుద్ధి చేసేదలా నిరుడు 10 లక్షల 40 వేల టన్నుల నూనె శుద్ధిచేస్తున్నదనీ, అటే కర్మాగారాల ఉత్పత్తి కనీ 15 లక్షలనుంచి 28 లక్షలటన్నులకు పెరిగిందనీ శ్రీ మాలవ్యా వివరించారు.

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27

అఖిలభారత మానవసేవా సంఘ రజతోత్సవాలను రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ 29 తేది ప్రారంభిస్తారు.

రాష్ట్రపూరిపాకల సంఘం

కార్యవర్గం ఎన్నిక

కరీంనగరు, ఏప్రిలు 28

కరీంనగరు జిలా చేనేత కార్మిక సంఘం కార్యాలయంలో ఇటీవల జరిగిన ఒక సభలో రాష్ట్రీయ పూరిపాకల సంఘాన్నొక దానినీ నెలకొల్పారు.

సిరిసిల్ల నాన్‌జ్ఞాక్ అధ్యక్షులు శ్రీ కె నరసింహారెడ్డి సభకు అధ్యక్షత వహించారు.

శ్రీ యం బుచ్చిరెడ్డిని అధ్యక్షుడుగాను, శ్రీ యస్ ఆర్. లక్ష్మణ్, శ్రీ వేముల వెంకటనరసయ్య ఉపాధ్యక్షులుగాను, శ్రీ అన్నవదాస్ బలరాం కార్యదర్శిగాను ఎన్నికైనారు.

పేరుమోసిన బందిపోటుదొంగకాల్చివేత

జైపూర్, ఏప్రిల్ 28

పదసింగ్ అనే ప్రసిద్ధి కెక్కిన దోపిడీదొంగను గతవారం ధోల్పూరు ప్రాంతాలలోని అడవులలో జరిగిన పోరాటంలో పోలీసులు కాల్చి చంపేశారు.

జయ్ సింగ్ అనే మరో ప్రసిద్ధి కెక్కిన దోపిడీ దారును పోలీసులు నిర్బంధించారు.

అజీపూర్ అడవులో వారిద్దరు రహస్యంగా గడుపుతున్నారు. ఈ సంగతి పోలీసులకు తెలిసి వారిని ముట్టడించారు. తరువాత పోరాటం జరిగింది.

ఒక తుపాకిని, ఒక బాటు తుపాకిని, కొన్ని తోటాలను పోలీసులు వశం చేసుకున్నారు వీరు ఎత్తుకొని పారిపోయిన ఒక స్త్రీని పోలీసులు కనుగొని గలిగారు.

రాజీచర్చలు జరుగుతుండగా ఫ్యాక్టరీ మూసివేత

ఇనుము, ఉక్కు సంస్థచర్యపై సిబ్బంది సంఘం విమర్శ

(ఆంధ్రభూమిప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 28

తన ఆధీనంలోవున్న ఫ్యాక్టరీని ఏప్రిల్ 17 నుంచి మూసివేస్తున్నట్టు తెలియజేసే ఆశీదులకు భారత ఇనుము, ఉక్కు సంస్థ వారి పాలక వర్గం జారీచేసినట్టు అసమాఖ్యప్రతి ఒకరు తెలియు చేశారు.

అధిక వేతనాలు, కరువుభత్యం లేకుండా పనిచేసిన కార్మికులకు శాశ్వత కార్మికులుగా పరిగణించడం మొదలైన కార్మికులపై ప్రభుత్వం సలహాను పురస్కరించుకొని రాజీ సంప్రదింపులు జరుగుతున్న తరుణంలోనే పై చర్యను తీసుకోవడం జరిగిందని ఆ ప్రతినిధి తెలియచేశారు.

రేడియో లైసెన్సులు

పారవేసుకున్నవారికి కొత్తవి ఇవ్వటంలో సౌకర్యం

హైదరాబాద్, ఏప్రిల్ 28

ఇండ్లలోగాని లేదా వ్యాపార సంస్థలలోగాని ఉపయోగించే రేడియో సెటులకు తీసుకున్న లైసెన్సులను పారవేసుకున్నవారు వాటికి బదులు తిరిగి కొత్త లైసెన్సులు పొందడానికి పోస్టల్ సర్కిళ్ళు అధికారులకు దరఖాస్తులు పెట్టడం ఇప్పటి వరకు పద్ధతిగా వస్తున్నది. అయితే లైసెన్సుదారు సౌకర్యార్థమై. యీ పద్ధతిని మార్చి హెడ్ పోస్టాఫీసులూ, సబ్ పోస్టాఫీసులలోకూడా ఇటువంటి లైసెన్సులను జారీ చేయడానికి భారత ప్రభుత్వం నిశ్చయించింది.

వ్యాపార సంస్థలలో ఉపయోగించే రేడియోలకు తీసుకొనే లైసెన్సులను 1961 మే 1 వ తేదీనుంచి ఏదైనా హెడ్ పోస్టాఫీసు లేదా సబ్ పోస్టాఫీసు నుంచి కూడా దరఖాస్తు ఫారములను దాఖలుచేసి పాండవచ్చును దొరకకుండాపోయిన లైసెన్సులకు బదులుగా కొత్తలైసెన్సులకొరకు దరఖాస్తు పెట్టేటప్పుడు తాము లోగడ ఏరబ్ పోస్టాఫీసు లేదా హెడ్ పోస్టాఫీసు నుంచయితే లైసెన్సు పొందారో అక్కడే తిరిగి దరఖాస్తులు దాఖలు చేయడం మంచిది.

రైల్వేసిబ్బందికి వేతనాలభేర్లు

మజ్దూర్ సంఘం పిలుపు

బొంబాయి, ఏప్రిల్ 28

నాలుగురోజులుగా జరుగుతున్న సెంట్రల్ రైల్వే మజ్దూర్ సంఘ వార్షిక సమావేశం నిన్నటితో పూర్తి అయింది. "రైల్వే పనివారల కోసం వేతనసంఘం నియమింపబడాలని, మధ్యవర్తిత్వంద్వారా రైల్వే పనివారిలో ఏర్పడిన సమస్యల నివారణకు చానుకోవాలని ఈ సంఘం కేంద్ర ప్రభుత్వాన్ని అర్థించింది. ఈ అభ్యర్థన తీర్మానాన్ని ఏకగ్రీవంగా సమావేశం ఆమోదించింది.

ఈ సమావేశం ఇంకా ఇలా తీర్మానించింది. "వేతనసంఘ నియామకం జరిగితేగాని పనివారి బతుకు బాధ్యతలను గుర్తించి సరియైన జీతాలను నిర్ణయించే అవకాశం వుండదు. సమీకృతులైన కార్మికవర్గ ప్రతినిధులూ కలిసి ఏర్పడిన వేతన నిర్ణాయక సంఘంద్వారానే న్యాయ బద్ధంగా జీతాల నిర్ణయం జరగటానికి అవకాశం వున్నది ఎందుకంటే ఈ సంఘం శాస్త్రబద్ధంగా జాతీయ ఆర్థికాదాయం ఎలా వున్నది, ఎవరివరికి ఏ విధ్యుక్తులో జీతాలు నిర్ణయించాలి. వేతన గరిష్ట కనిష్ట ప్రమాణాలు నిర్ణయించటానికి తగినంత సమర్థత కలిగి వుంటుంది."

మధ్యవర్తిత్వాన్ని గురించి ప్రస్తావిస్తూ, "ప్రస్తుతం ఉన్నవిధంగా వుంటే పరిస్థితులు చక్కబడటం సాధ్యంగాదు న్యాయ బద్ధమైన మధ్యవర్తిత్వం ఒక్కటే నేడు కార్మికుల పీడిస్తున్న నిరాశ నిస్పృహల మార్గం. ఈ సాధారణ సమావేశం కోరేది ఏమంటే, మధ్యవర్తిత్వ సంఘం అంటూ నిర్మాణం ఒకటి జరగాలి. అలా ఏర్పడినప్పుడే యాజమాన్యానికి, పని వారికి అభిప్రాయ భేదాలు కలిగి వారుభయులు పరిష్కరించుకోలేని సమయంలో ఈ సంఘానికి నివేదించుకోవటానికి పరిష్కరించుకోవటానికి అవకాశం వుంటుంది." అని ఈ తీర్మానం వివరిస్తున్నది.

ఈ సమావేశంలో ఆహారధాన్యాల సరఫరా యాజమాన్యంలో కార్మికుల పాత్ర, వేతన సంఘ నిర్ణయానుసులు చేయటం, వగైరా విషయాలపై చర్చలు సాగినయి.

మదింపులో మార్పులవల్ల ఆదాయంపన్ను రాబడితరుగు

:(o):

ఆర్థిక సంఘం అధ్యక్షుడు శ్రీ చందా వెల్లడి

భోపాల్, ఏప్రిల్ 28

రాబడి పన్ను తరతమ విభజనలో 1956 లో చేసిన మార్పుల వల్ల దేశం మొత్తం మీద రాబడి పన్నువల్ల వచ్చే ఆదాయం పడిపోయిందని తృతీయ ఆర్థిక సంఘం అధ్యక్షుడు శ్రీ వి కె. చందా నిన్న యిక్కడ విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో యీ సంఘ సభ్యులు 5 రోజులనుంచి చర్చిస్తున్నారు. ఈ చర్చల అనంతరం విలేకరుల సభలో శ్రీ చందా మాట్లాడుతూ ఇలా అన్నారు:

రాబడి పన్ను తరతమ విభజనవల్ల రిజిస్టర్డు కంపెనీలనుంచి పన్నులు వేసే పన్నులు రాబడి పన్నుగా భావించటం కాదనీ. దీనివల్ల రాబడి పన్నులో ఆదాయం తగ్గిందన్నారు

ఇటీవల ప్రత్యక్ష పన్నులకు బదులు పరోక్ష పన్నులు వసూలు చేయాలనే ఉద్దేశం ప్రబలంగా కనిపిస్తున్నదనీ, ఈ వైఖరి మన దేశంలోనే కాకుండా యావత్ప్రపంచంలోను ప్రబలున్నదనీ అన్నారు. శ్రీ చందా.

ప్రణాళికా ఖర్చుకు ప్రణాళికేతర ఖర్చుకు ఉన్న వివాదాన్ని ప్రస్తావించి, ప్రణాళికాఖర్చు ముఖ్యమైనదే అయినా, అత్యుత్సాహంలో ప్రణాళికేతర ఖర్చుకు ప్రాముఖ్యతనివ్వని వారితో తాను ఏకీభవించనన్నారు.

ప్రణాళికా ఖర్చుకు అధిక ప్రాముఖ్యాన్ని ఇవ్వకూడదని తన వ్యక్తిగత అభిప్రాయంగా చెప్పారు.

సమర్థవంతమైన పరిపాలన, ప్రణాళికా పథకాలను ఆచరణలో కొనసాగించాలనే విశ్వాసం, దృఢ నిశ్చయం కలిగి కార్యవర్గం లేకపోతే ప్రణాళికా ఖర్చువల్ల ఆశించిన లక్ష్యం సిద్ధించదన్నారు.

ఈ సంఘం ఇంతవరకు పూర్వం అస్సాంను సందర్శించారు. వీరు సందర్శించిన రాష్ట్రాలలో మధ్య ప్రదేశ్ రెండవది. డిసెంబరులోగా వీరు తమ నివేదికను పూర్తిచేస్తారు.

విదేశాంగ మంత్రిత్వశాఖలో ఆఫ్రికా వ్యవహారాల విభాగం

:(o):

లోక్‌సభ అంచనాల సంఘం సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28

విదేశాంగమంత్రిత్వశాఖలో కొత్తగా 'ఆఫ్రికా వ్యవహారాల విభాగం నెలకొల్పాలని లోక్‌సభ అంచనాల సంఘం శిఫారసు చేసింది.

ప్రపంచరంగంలో ఆఫ్రికా రాజకీయ ప్రాధాన్యత హెచ్చుతూన్న దృష్ట్యాను, ఆఫ్రికాలో అనుక్షణము సంభవిస్తున్న ఎడతెగని మార్పుల దృష్ట్యాను ఆఫ్రికా ఖండంలోని యే ప్రధాన దేశముతోను ప్రత్యక్ష దౌత్య సంబంధాలు లేకుండా పోలేదని గూడా ఆ సంఘం సూచించింది.

అంచనాల సంఘం అధ్యక్షులు శ్రీ హెచ్. సి. దాసప్ప విదేశాంగ మంత్రిత్వశాఖ వ్యవహారాలు గురించి లోకసభకు సమర్పించిన నివేదికలో యింకా యిలా పేర్కొన్నారు.

సాంస్కృతిక వ్యవహారాల విభాగం గూడా ఒకటి విదేశాంగ మంత్రిత్వశాఖలో ఏర్పాటు చేయాలి. విదేశాలలో దౌత్యాలయాలు విశేషంగా నెలకొల్పటం సముచితమే. అయిదు బలం అంతగా లేకపోయినా, ప్రపంచరంగంలోని ఉభయకూటముల వారిచేత భారత దేశం గౌరవింప బడుతూండటానికి కారణం విదేశ వ్యవహారాలలో ఇండియా నిరపేక్ష సంవిధానమును వలంబించటమే మన విదేశాంగ విధానం మన సాంప్రదాయాలకు, సంస్కృతికి అనుగుణ్యంగానే వుండటంవల్ల అందరితో సామరస్యం నెరపటం సాధ్యపడుతున్నది"

ఇంటిపైనుంచి పడి ఒకని మరణం

హైదరాబాద్, ఏప్రిల్ 28

అబ్దాసిఅలీ అనే ఒక వ్యక్తి దేవిడీఇక్బాలుదౌలలోని తన యింటి కప్పుపై నుంచి జారిపడి ప్రాణాలు కోల్పోయాడు ఏ పోమరమృత్యువు గురించి చూడటానికి అయన పైకి ఎక్కాడట. కప్పుకూలింది. ఉస్మానియా ఆస్పత్రిలో చేర్చిన తర్వాత నిన్న రాత్రి అయన మరణించాడు.

ఉద్యోగాన్వేషణలో మహిళలు

న్యూఢిల్లీ, ఏప్రిల్

1960 సంవత్సరంలో 14 800 మంది శ్రీ కోసం దరఖాస్తులు నెలకు 1740 మంది నాలలోకి తీసుకుంటారు మెంట్ ఎ న్నారు.

క్రీడా భూమి

వెంకటరావు స్మారక హాకీ టోర్నమెంటు

సెమీఫైనల్ చేరిక

(ఆంధ్రభూమి విలేకరి)

హైదరాబాద్, ఏప్రిల్ 28

వెంకటరావు స్మారక హాకీ చాంపియన్ షిప్ క్వార్టర్ ఫైనల్ పోటీలో రోస్టురవాణా రిక్రియేషన్ క్లబ్ 2-1 గోళ్ళతో హైదరాబాద్ క్లబ్‌ను ఓడించి సెమీఫైనల్స్‌కు వచ్చినది.

మహిళల జాతీయ హాకీ చాంపియన్‌షిప్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28

జాతీయ మహిళల హాకీ చాంపియన్ షిప్ పోటీలు మే 13వ తేదీన భోపాల్‌లో ప్రారంభమవుతాయని అఖిలభారత మహిళల హాకీ సంఘం కార్యదర్శిని శ్రీమతి గురుదీప్ నానిహాల్‌సింగ్, నేతిక్కడ ప్రకటించారు.

కాంగ్రెస్ పార్టీ ఉపనాయకుని ఎన్నిక

(1వ పేజీ తరువాయి)

నాయకునికి ఒక విజ్ఞాపన పత్రాన్ని సమర్పించారు. ఎన్నికను వాయిదా వేయాలని వారు అందులో సూచించారు. నేడుదయం జరిపిన కాంగ్రెసు పక్ష కార్యవర్గ సమావేశంలో చాలామంది సభ్యులు యీ వాయిదా ప్రతిపాదనను సమర్థించారు. విపరీతంగా ప్రచారం జరగడంవల్ల, వాతావరణం కలుషితమైందని వీరు అభిప్రాయపడ్డారు. ఒక రిద్దరు మాత్రం కార్యక్షేత్రపర్యటనలు తోటాటు ఉపనాయకుని ఎన్నికలు అనంతరం జరుపకూడద